# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం
24 ఫిబ్రవరి 2026


# ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య సోదరుడికి ప్రభుత్వ ఉద్యోగం



## నియామక పత్రం అందజేసిన కలెక్టర్

**నిజామాబాద్ ప్రతినిధి , ఫిబ్రవరి 23 (నినాదం ) :**
ఎక్సైజ్ కానిస్టేబుల్ కుమారి గాజుల సౌమ్య సోదరుడు గాజుల శ్రవణ్ కు ప్రభుత్వం ఉద్యోగ అవకాశం కల్పించగా, ఈ మేరకు కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం తన చాంబర్ లో ఉద్యోగ నియామక పత్రం అందజేశారు. విధి నిర్వహణలో భాగంగా ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య గత నెల 23వ తేదీన తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో గంజాయి స్మగ్లర్లు కారుతో ఢీ కొట్టడంతో తీవ్రంగా గాయపడి తొమ్మిది రోజులు మృత్యువుతో పోరాడి జనవరి 31న చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విదితమే. సౌమ్య అంత్యక్రియలను ప్రభుత్వం అధికార లాంచనాలతో జరిపించడమే కాకుండా, ఇటీవలే నిజామాబాద్ పర్యటనకు హాజరైన



సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన చేతుల మీదుగా సౌమ్య కుటుంబ సభ్యులకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియాను అందించారు. బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని ప్రకటించారు. ఈ మేరకు సౌమ్య సోదరుడు గాజుల శ్రవణ్ కు ఎక్సైజ్ శాఖ లో జూనియర్ అసిస్టెంట్ గా ప్రభుత్వం ఉద్యోగం కల్పించగా, కలెక్టర్ ఇలా త్రిపాఠి నియామక పత్రం అదించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సంఘటన జరిగిన నెల రోజుల లోపే సౌమ్య కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా, సౌమ్య సోదరుడు శ్రవణ్ కు ప్రభుత్వ ఉద్యోగం కల్పించిందని అన్నారు. బాధిత కుటుంబానికి ఇకముందు కూడా ప్రభుత్వ యంత్రాంగం తోడ్పాటుగా నిలుస్తుందని కలెక్టర్ భరోసా కల్పించారు. సౌమ్య మరణానికి కారకులైన వారిని కఠినముగా శిక్ష పడేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లోఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, సీ.ఐ స్వప్న, ఎస్.ఐ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## గోదావరి జలాలతో చెరువులు నింపి పచ్చని మాగాణి లక్ష్యం

**రైతులతో కలిసి కాలువల పరిశీలన.. అధికారులకు సూచనలు,బజ్జుతండ సర్పంచ్ రవి చిన్న రాథోడ్ వెల్లడి.**

**నల్లబెల్లి, ఫిబ్రవరి 23 (నినాదం):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం గ్రామ అభివృద్ధి, రైతుల సంక్షేమమే ప్రధాన ధ్యేయమని బజ్జుతండ సర్పంచ్ రవి చిన్న రాథోడ్ తెలిపారు. గోదావరి జలాలను పూర్తిస్థాయిలో విని యోగించి చెరువులను నింపి, పంట పొలాలను పచ్చని మాగాణిలా మార్చడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. బజ్జుతండ, గుండ్లపహాడ్ శివారులో ఉన్న బంగారు కుంత, రెగ్యులకుంట, దేవతలకుంట చెరువులకు నీరు చేరే కాలువలను గ్రామ రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. కాలువల్లో ఎక్కడైనా అడ్డంకులు ఉంటే తొలగించాలని, నీటి ప్రవాహం సజావుగా జరిగేలా పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. చెరువులు నిండితే భూగర్భ జలమట్టం పెరిగి, రైతులకు సాగునీటి సమస్యలు తగ్గుతాయని పేర్కొన్నారు. వర్షాధార వ్యవసాయం నుంచి సాగునీటి ఆధారిత వ్యవసాయానికి మారితే పంటల ఉత్పాదకత పెరిగి రైతుల ఆదాయం మెరుగవుతుందని చెప్పారు. గోదావరి జలాలు ప్రతి కాలువకు చేరేలా కాంట్రాక్టర్లు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. చెరువుల నింపుదలలో గ్రామ ప్రజలు, రైతులు సహకరించాలని కోరారు. నీటి వన రులనుసంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. గ్రామాన్ని సస్యశ్యామలం చేయడంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు లకావత్ ధర్మ, లునవత్ ఖాసీం, వార్డు సభ్యుడు అజ్మీరా రాందాస్, బానోత్ తిరుపతి, రామల్, అజ్మీరా రమేష్, కొమ్మాలు, రవీందర్ మరియు రుద్రగూడెం తండా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## రాష్ట్ర స్థాయి నృత్య పోటీలలో "ప్రసంగి" విద్యార్థుల జయకేతనం

**జమ్మికుంట ప్రఖ్యాతి నిలబెడుతున్న స్టూడియో**

**జమ్మికుంట ఫిబ్రవరి 23 (నినాదం)**
కరీంనగర్‌లోని రెయిన్ స్టార్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి నృత్య పోటీలలో జమ్మికుంటకు చెందిన ప్రసంగి డాన్స్ స్టూడియో, ఫిట్‌నెస్ సెంటర్ విద్యార్థులు ప్రతిభ చాటుతూ.. విశేష విజయాలు సాధించారు. జూనియర్ డ్యూయెట్ విభాగంలో ప్రకృతి, రసజ్ఞ ప్రథమ స్థానం పొందగా, జూనియర్ ఫోక్ సోలో విభాగంలో ప్రకృతి ప్రథమ స్థానం సాధించింది. జూనియర్ వెస్ట్రన్ సోలో విభాగంలో రసజ్ఞ తృతీయ బహుమతి అందుకుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ ,మేజిస్ట్రేట్ పమెలా సత్పతి, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ మహేశ్వర్ , అలాగే ప్రత్యేక అతిథిగా జబర్దస్త్ టీమ్‌కు చెందిన జీవన్ హాజరై విద్యార్థులను అభినందించారు.న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన సర్వేష్ , ఉమా మహేశ్వర్ , నక్క అశోక్ మాట్లాడుతూ..“జమ్మికుంట పేరు ప్రతిష్టలను నిలబెట్టారు. మీరు ఎక్కడికి వెళ్లినా విజయాలు మీ సొంతం అవుతాయి” అని ప్రశంసించారు.ప్రసంగి డాన్స్ స్టూడియో, ఫిట్‌నెస్ సెంటర్ డైరెక్టర్ శ్రీలత మాట్లాడుతూ.. విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు. జమ్మికుంటలో స్థాపించిన ఈ సంస్థ ద్వారా అనేక మంది విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. సమ్మర్ క్యాంప్‌లో విద్యార్థులను చేర్పించి, ఉన్నత స్థాయికి తీర్చిదిద్దేందుకు తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాస్టర్ ప్రసంగి, మాస్టర్ రాజు(రాజేష్)ని ఘనంగా సన్మానించారు. ఏప్రిల్ 1 నుంచి సమ్మర్ క్యాంప్ ఉంటుందని, జమ్మికుంట పట్టణ, పరిసర ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పిల్లలను చదువు తో పాటు వారికి ఇష్టమైన నృత్యం, డ్యాన్స్ ఇత రా లలో ప్రోత్సహించాలని ప్రసంగి డ్యాన్స్ స్టూడియో ప్రొప్రైటర్ శ్రీలత తెలిపారు.

## హైదరాబాద్‌కు దీటుగా మున్సిపాలిటీల అభివృద్ధి

**మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**



**చేవెళ్ల ఫిబ్రవరి 23(నినాదం):-**
హైదరాబాదుకు దీటుగా మున్సిపాలిటీల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సాధిస్తున్నారని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్ల నియోజకవర్గం లోని నూతన మున్సిపాలిటీలు, చేవెళ్ల మొయినాబాద్, గెలుపొందిన, మున్సిపల్ చైర్ పర్సన్, దేవర సమత వెంకటరెడ్డి, మొయినాబాద్ చైర్ పర్సన్ సోనియా దర్శన్, కౌన్సిలర్లకు, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి, చీఫ్ విప్ మహేందర్ రెడ్డి హాజరై నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్‌లు, కౌన్సిలర్‌లను శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ కు కూతవేటు దూరంలో ఉన్న చేవెళ్ల నియోజకవర్గం లోని మున్సిపాలిటీలను, హైదరాబాద్కు దీటుగా అభివృద్ధి చేస్తామని, ఆదిశగా మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని అన్నారు.. మున్సిపాలిటీల అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి విజన్ తో పనిచేస్తున్నారని, మున్సిపల్ లో మౌలిక సదుపాయాలు అభివృద్ధి



కొరకు ప్రత్యేక నిధులు కేటాయించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పైన నమ్మకంతో ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి చేవెళ్లను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా పారదర్శక పాలన అందించాలని నూతన పాలకవర్గానికి సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, డీసిసి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, పార్లమెంట్ ఇంచార్జి బొంతు రామ్మోహన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి జనార్దన్ రెడ్డి, గోనె ప్రతాపరెడ్డి సీనియర్ నాయకులు కౌన్సిలర్సు వివిధ గ్రామాల సర్పంచులు మాజీ జెడ్పిటిసి వాటి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా జెసిఐ శాతవాహన మూడవ బాధ్యతల స్వీకారోత్సవం

**యువతలో నాయకత్వం, సేవా దృక్పథం పెంపొందింపే లక్ష్యమని ప్రముఖుల అభిప్రాయం**

**కరీంనగర్, ఫిబ్రవరి 23(నినాదం)**
పట్టణంలోని సుభాష్‌నగర్‌లో ఉన్న ఎస్‌కే బ్యాంకెట్ హాల్‌లో జెసిఐ కరీంనగర్ శాతవాహన మూడవ బాధ్యతల స్వీకారోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎండి. మతిన్ మాట్లాడుతూ, జెసిఐ సంస్థ యువతలో నాయకత్వ లక్షణాలు, సేవా భావం, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. సమాజానికి ఉపయోగపడే ఆలోచనలు, సేవా తత్వం కలిగిన వారే ఉత్తమ నాయకులుగా ఎదగగలరని తెలిపారు. జోన్ అధ్యక్షుడు గౌతమ్ కుమార్ జైన్ మాట్లాడుతూ, నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ఆవుల సుధాకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. జెసిఐ ద్వారా నాయకత్వం, వ్యాపార నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.మాజీ జాతీయ ఉపాధ్యక్షుడు దడిగల రమేష్ మాట్లాడుతూ, వ్యక్తిగత అభివృద్ధితో పాటు ఇతరుల అభివృద్ధికి దోహదపడే కార్యక్రమాలను జెసిఐ చేపడుతోందని వివరించారు.2026 సంవత్సరానికి అధ్యక్షుడిగా ఎన్నికైన ఆవుల సుధాకర్ మాట్లాడుతూ, సంస్థను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. జూనియర్ విభాగాన్ని ప్రారంభించడం ఆనందదాయకమని, ఇప్పటికే పది మంది సభ్యులు చేరారని వెల్లడించారు. సభ్యత్వ వివరాల కోసం 9059104560 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో 2025 అధ్యక్షుడు సీఎం. సాయిబాబు, స్థాపక అధ్యక్షుడు రాజేందర్, కార్యదర్శి శృతి, ఖజాంచీ తేజస్విని, లామ్ సభ్యులు, జూనియర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## చైర్ పర్సన్, వైస్ చైర్‌పర్సన్లను సన్మానించిన వార్డు సభ్యులు, నాయకులు

**అన్ని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తాం**

**ఆర్మూర్, ఫిబ్రవరి 23 (నినాదం):**
భీంగల్ పట్టణంలోని నాలుగవ వార్డులో నూతనంగా ఎన్నికైన భీంగల్ మున్సిపల్ చైర్పర్సన్ నాగమణి, వైస్ చైర్ పర్సన్ సంటి లతలు సోమవారం నాలుగవ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ నాగమణి, వైస్ చైర్ పర్సన్ సంటిలత ను నాలుగో వార్డ్ కు చెందిన సభ్యులు బర్ల మోహన్, మీసాల నవీన్, ఉట్నూర్ సురేష్, బైండ్ల మహేష్, కాపు హరీష్ లు సాధారణంగా ఆహ్వానించి చైర్ పర్సన్, చైర్ పర్సన్ లకు పుష్పగుచ్చాలు అందించి, శాలువాలు కప్పి అభినందించారు. ఈ సందర్భంగా భీంగల్ మున్సిపల్ చైర్పర్సన్ నాగమణి, వైస్ చైర్పర్సన్ సంటిలత లు మాట్లాడుతూ, తమను ఆదరించి సన్మానించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. సన్మానాలు ముఖ్యం కాదని, రాజకీయాల కతీతంగా, పార్టీల కతీతంగా కాంగ్రెస్ పార్టీలోని అందరి నాయకుల సహకారంతో భీంగల్ మున్సిపల్ పరిధిలో ప్రతి వార్డును అభివృద్ధి పరుస్తామని వారు తెలియజేశారు.

## రజక కుటుంబంపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**రజక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయికృష్ణ డిమాండ్**

**హుజూరాబాద్‌లో రజక మహిళల భారీ నిరసన.**



**జమ్మికుంట,, ఫిబ్రవరి 23 (నినాదం)**
నాగర్ కర్నూల్ మండలం కుమ్మెర మల్లన్న జాతరలో రజక కుటుంబంపై అమానుషంగా దాడి చేసి, రెండు నెలల పసికందు మృతికి కారణమైన అగ్రకుల అహంకారులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని రాష్ట్ర రజక కార్యదర్శి కొలిపాక సారయ్య, రజక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మటూరి సాయికృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రజక మహిళలతో కలిసి ఆయన భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. అమానుష దాడిని ఖండిస్తూ.. ఈ సందర్భంగా సాయికృష్ణ మాట్లాడుతూ, మల్లన్న దర్శనం కోసం వెళ్లిన చాకలి చంద్రకళ కుటుంబాన్ని అడ్డుకోవడం సభ్య సమాజం తలదించుకోవాల్సిన విషయమని మండిపడ్డారు. కులం పేరుతో దూషిస్తూ, ఆలయంలోకి ప్రవేశం లేకుండా అడ్డుకోవడమే కాకుండా, ఎదురు తిరిగినందుకు కుటుంబ సభ్యులపై విచక్షణారహితంగా దాడి చేయడం దుర్మార్గమని అన్నారు. ఈ దాడిలోనే రెండు నెలల పసికందు మరణించడం అత్యంత విషాదకరమని, దీనికి బాధ్యులైన వారిపై హత్య కేసు నమోదు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

**పోలీసుల తీరుపై ఆగ్రహం:**
బాధిత కుటుంబం ఫిర్యాదు చేయడానికి వెళ్తే, కనీసం కేసు నమోదు చేయకుండా వారిని వేధించిన పోలీసుల తీరును ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించి, నిందితులకు కొమ్ముకాసిన పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు మరియు నిందితులు జైలుకు వెళ్లే వరకు రజక సమాజం పోరాటాన్ని ఆపదని ఆయన హెచ్చరించారు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా యావత్తు రజక లోకం ఏకమై బాధిత కుటుంబానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.
ఈ నిరసన కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొలిపాక సారయ్య, నాయకులు నల్ల బాలరాజ్, కొలిపాక శ్రీనివాస్, కొలిపగ రమేష్, కొండపాక పవన్, నల్ల సుమన్, సుంకరి మొగిలి, కొలిపక వెంకటేష్, కొండపాక లక్ష్మి, నిమ్మటూరి రమ, వసంత, భూలక్ష్మి, స్వరూప, కొలిపాక రంగయ్య పాల్గొన్నారు. అలాగే ప్రజాసంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్, తులసి లక్ష్మణమూర్తి, చిలకమర్రిశ్రీనివాస్, సాదుల రవీందర్, ఇప్పకాయల సాగర్ తో పాటు తదితరులు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.



## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**కార్మిక శాఖ అధికారికి ఏఐటీయూసీ వినతిపత్రం**

**మెట్‌పల్లి ఫిబ్రవరి 23 ( నినాదం)**
భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని (ఏఐటీయూసీ) నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మెట్‌పల్లిలోని కార్మిక శాఖ కార్యాలయంలో లేబర్ ఆఫీసర్ ఆర్. కృష్ణసాగర్‌కు వినతిపత్రం అందజేశారు. (ఏఐసిబిడబ్ల్యు) జాతీయ కమిటీ నిర్ణయం మేరకు ఫిబ్రవరి 23న చేపట్టనున్న ఆందోళన కార్యక్రమానికి సంబంధించి ఈ వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఎశమేని గణేష్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. సహజ మరణానికి ఐదు లక్షల రూపాయల సహాయం అందించాలని, ప్రసూతి సహాయం, వివాహ కానుకలను ఒక్కోటి లక్ష రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. డెత్ క్లెయిమ్ ఇన్సూరెన్స్‌ను ప్రైవేటు కంపెనీలకు అప్పగించిన నిర్ణయాన్ని రద్దు చేయాలని, సంక్షేమ బోర్డుకు కార్మిక సంఘాల ప్రతినిధులతో పాలక మండలిని నియమించాలని కోరారు. తెలంగాణలో అమలులో ఉన్న జీవో నెం.12ను సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి ఉస్మాన్, సమీర్, ఖాతా వినయ్, మాతంగి శ్రావణ్, చౌదరి శివకుమార్, జనగాం రమేష్, మారంపల్లి రాజశేఖర్, తులసిరాజు తదితరులు పాల్గొన్నారు.





## పలు కుటుంబాలను పరామర్శించిన మానాల మోహన్ రెడ్డి

**ఆర్మూర్, ఫిబ్రవరి 23 (నినాదం):**
బాల్కొండ నియోజకవర్గం ఏరుగట్ల మండలంలోని పలు గ్రామాలలో బాధిత కుటుంబాలను సోమవారం రోజున రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్, మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి పలు బాధిత కుటుంబాలను సందర్శించి పరమర్శించారు. మండల కేంద్రంలో గల దోంచందా గ్రామంలో ఇటీవలే సర్జరీ చేయించుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొహమ్మద్ అశ్వక్ భాయ్ కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మండలంలోని నాగేంద్రనగర్ గ్రామంలో ఇటీవల బేరన్ దేశంలో ప్రమాదానికి గురైన అల్లెపు రాజారాం కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. మండల కేంద్రమైన గ్రామ ఏరుగట్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు రొక్కెడ లింబరాజు తల్లి లింబవ్వ అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను సందర్శించి పరామర్శించారు. మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమ దేవారెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రెండ్ల రమేష్, గుమ్మిరాళ్ సర్పంచ్ సంజీవ్, ఉప సర్పంచ్ సున్నపు లక్ష్మి శీను, నాగేంద్ర నగర్ సర్పంచ్ రంజిత్, దోంచందా గ్రామ ఉపసర్పంచ్ హనుమంత్ రెడ్డి, రవి రెడ్డి, లింగారెడ్డి, ఎం.డి. మునీరుద్దీన్, రొక్కెడ సంజీవ్, ఎం.డి. అన్వర్, జున్నాల గణేష్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం, తెలంగాణ
24 ఫిబ్రవరి 2026

## వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల పోషణ వారసుల బాధ్యతే

### జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 23 (నినాదం):** వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ పిల్లలపై వారసుల బాధ్యతే అని, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదద్రులను విస్మరించునట్లు పిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ డి.సునీతా రెడ్డి హెచ్చరించారు. సోమవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 16 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ సునీతా రెడ్డికి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. వృద్ధుల గౌరవం కాపాడటం ప్రతి కుటుంబం బాధ్యత అని, తల్లిదండ్రులు పిల్లల కోసం కష్టపడిన రోజుల్ని గుర్తు చేసుకుంటూ దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.నేటి ప్రజావాణిలో మొత్తం16 ఫిర్యాదుల్లో 2 భార్యభర్తల పిర్యాదులు,7 భూతగాదాల ఫిర్యాదులు, 7 పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

## స్పందించారు.. ప్రజల సమస్యలు పరిష్కరించారు

### వార్డును సందర్శించిన కౌన్సిలర్ చుక్క జయశ్రీ రాజు



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 23 (నినాదం):** వార్డులో నెలకొన్న సమస్యలు తమ దృష్టికి వచ్చిన వెంటనే స్పందించారు.. వారి సమస్యలు పరిష్కరించారు. వనపర్తి పట్టణంలోని 1వ వార్డులో పలు సమస్యలను ప్రజలు సోమవారం వార్డు కౌన్సిలర్ చుక్క జయశ్రీ రాజు దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించిన ఆమె వార్డులో ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో అక్కడికి వెళ్లి ప్రజల ద్వారా వాటిని తెలుసుకున్నారు. తాత్కాలికమైన సమస్యలు డ్రైనేజీ క్లీనింగ్, మంచినీటి సరఫరా, వార్డులో ఉన్న గుంతలు తదితర సమస్యలను అప్పటికప్పుడే మునిసిపల్ సిబ్బంది ద్వారా పరిష్కరించారు. వీటితో పాటు వార్డులో ఉన్న సామూహిక మరుగుదొడ్లు, తెలుగువాడ, కమలా నగర్ రోడ్డు, రాయిగడ్డ మరుగుదొడ్డి, రంగం భావి రచ్చకట్ట దగ్గర గల మరుగుదొడ్ల తలుపులు సరిగ్గా లేకపోవడంతో వాటిని మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వాటర్ లైన్మెన్ నరేష్ గౌడ్, సానిటరీ సిబ్బంది శివ, వార్డు జవాన్ తదితరులు పాల్గొన్నారు

## వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తా

### సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్ హామీ





**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 23 (నినాదం):** మూడవ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చారు పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామంలోని మూడవ వార్డులో సోమవారం సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్ మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వార్డు సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, కావలి సరోజ, ఉషన్న ఉన్నారు. వడ్ల కృష్ణ ఇంటిదగ్గర స్తంభాన్ని రీప్లేస్మెంట్ చేయాలని, రోడ్డుకు అడ్డం ఉందని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని ప్రజలు సర్పంచ్ ను కోరారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్ వార్డు ప్రజలకు చెప్పారు. అదే విధంగా చౌట చెరువు, వెంకన్న చెరువు, పెద్ద కాలువ నీళ్ల వల్ల దోమలు ఎక్కువగా ఉన్నాయని, త్వరలోనే దోమల మందు స్ప్రే చేయిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మధిరాల రామ్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, బోయిని కృష్ణ, ఎం.బుచ్చన్న, కావలి యాదయ్య, కావలి ఉషన్న, మందడి బాలకృష్ణ, కావలి శివ, గొడుగు చంద్రశేఖర్, మేకల రాములు, భూపని కాశి తదితరులు పాల్గొన్నారు

# నిజాం షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించాలి

### కార్మికుల బతుకులతో చెలగాటమాడుతున్న ప్రభుత్వ వైఖరిని ఎండగడతాం

### కార్మికులకు న్యాయం జరిగే వరకూ పోరాటం

### హిందూ మజ్దూర్ సభ రాష్ట్ర కార్యదర్శి ఆర్.ఈశ్వర్ ప్రసాద్





**సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 23, (నినాదం) :** నిజాం షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించాలని , ఫ్యాక్టరీలకు పూర్వ వైభవం కల్పించాలని, అనునిత్యం కార్మికుల బతుకులతో చెలగాటమాడుతున్న ప్రభుత్వ వైఖరిని ఎండగడదామని , కార్మికులకు రైతులకు అండగా ఉండి కార్మికులకు న్యాయం జరిగే వరకూ పోరాటం న్యాయపోరాటం చేస్తామని హిందూ మజ్దూర్ సభ రాష్ట్ర కార్యదర్శి ఆర్ ఈశ్వర్ ప్రసాద్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం హిందూ మజ్దూర్ సభ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిజాం షుగర్ ఫ్యాక్టరీలకు చెందిన మంబోజి పల్లి మెదక్ , బోధన్ , జహీరాబాద్ కార్మికులు సంగారెడ్డి కలెక్టరేట్ ముందు ఆందోళన చేపట్టి , జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు . అందుకు స్పందించిన కలెక్టర్ చక్కెర అభివృద్ధి విభాగం అధికారికి కార్మికులకు న్యాయం జరగెల చూడాలని ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా ఈశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు అనునిత్యం తీపి తినిపించే నిజాం షుగర్ ఫ్యాక్టరీలు, ఫ్యాక్టరీలో పనిచేసే కార్మిక బతుకులు దయానియంగా మారాయని, ఒకప్పుడు నిజాం రాజు ఈ నిజాం శాఖ షుగర్ ఫ్యాక్టరీలను స్థాపించి దాదాపుగా కొన్ని వేల మంది కార్మికులకు ఉపాధిని కల్పించడంతోపాటు , లక్షలాదిమంది చెరుకు రైతులకు అండగా నిలిచిన షుగర్ ఫ్యాక్టరీలు నేడు విలువల బోయినాయి , ఇలా మూగపోవడానికి కారణం గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాలంలో పెత్తందారి వ్యవస్థ ఈ నిజాం షుగర్ ఫ్యాక్టరీల భూములపై కన్నులబడి రాజకీయ నాయకుడు నాయకులకు కప్పాలు చెల్లించడంతో ఫ్యాక్టరీలను అతి చౌకగా అమ్మి అప్పటి చంద్రబాబు ప్రభుత్వం చేతులు దులుపుకుంది . అయితే దాదాపుగా 8 నిజాం షుగర్ ఫ్యాక్టరీలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయి. ఆ ఫ్యాక్టరీలను అన్నింటిని యూనిట్లుగా విడదీసి కారు చౌకగా ఫ్యాక్టరీలను ప్రైవేట్ యాజమాన్యాలకు కట్టబెట్టాయి . కానీ ఆ యాజమాన్యాలు కార్మికుల బతుకులతో చెలగాటం ఆడడమే కాకుండా, చెరుకు పండించిన రైతులకు బకాయిలు కూడా చెల్లించకుండా ఫ్యాక్టరీ మూసి వేయడం జరిగింది . కార్మికులను బలవంతంగా తొలగించి వారి బతుకులతో చెలగాట మాడారు . అంతేకాకుండా తొలగించిన కార్మికులకు , ఈ ఎస్ ఐ పి ఎఫ్ , గ్రాచుటీ మొదలైన కార్మికులకు రావలసిన చట్టపరమైన హక్కులను హరించడమే కాకుండా కార్మికుల జీవనోపాధిపై దెబ్బతీశారు . ఆ తర్వాత కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వచ్చిన తర్వాత నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని హామీ ఇచ్చి, ఆ ప్రభుత్వం కూడా ఫ్యాక్టరీలను తెరిపించకుండా కార్మికులకు మోసం చేసింది. ఆ తరువాత వచ్చిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఆయన కూడా ఫ్యాక్టరీ తెరిపిస్తామని హామీ ఇచ్చి గెలిచి తర్వాత హామీలను తుంగిలో తొక్కి కార్మికులకు అన్యాయం చేశారు. దాంతో కార్మికులు తమ బతుకులను దినదిన గండం గా గడుపుతున్నారు . ఇటు ప్రభుత్వం పట్టించుకోకుండా, అటు యాజమాన్యం పట్టించుకోకుండా వాళ్ళ బతుకులు దయానియంగా మారాయి. అయితే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మికులకు రైతులకు న్యాయం చేస్తానని చెప్పి వాగ్దానాలు చేసి మర్చిపోయినారు. ఇది ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి అద్దం పడుతుంది. చెరుకు రైతుల చెరుకు గానుగడడానికి ప్రైవేట్ యాజమాన్యాలు చెరుకుకు సరియైన మద్దతు ధర చెల్లించకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవస్థను పట్టించుకోని వైనం ఏర్పడిందని, ప్రభుత్వం దిగి వచ్చేవరకు పోరాటం ఉధృతం చేస్తామని కార్మికులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంబోజి పల్లి , ట్రైలెన్సుగర్, బోధన్ ఫ్యాక్టరీలకు చెందిన అనేక మంది కార్మికులు లక్ష్మణ్, అశోక్ బాబు, మల్లారెడ్డి, శివరాజ్ మరియు తదితర కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం





- అదనపు కలెక్టర్(రెవెన్యూ) లక్ష్మీనారాయణ

**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 23( నినాదం):** పౌరులు తమ హక్కులు కాపాడుకునేందుకు, అన్ని రకాల వేధింపుల నుంచి బయటపడడానికి ఉన్న వివిధ చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ మరియు జిల్లా మహిళా సాధికారత కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణకు ఉద్దేశించిన పోస్(ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హరాస్మెంట్)-2013 చట్టంపై సోమవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) నర్సింగరావు తో పాటు ముఖ్య అతిథిగా పాల్గొన్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పోస్ చట్టం 2013లో వచ్చినప్పటికీ సమాజంలో నేటికీ మహిళలపై వేధింపులు ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. లైంగిక వేధింపుల బారిన పడిన బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి తమకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేసినప్పుడే వేధింపులకు పాల్పడిన వారికి శిక్షలు పడి భవిష్యత్తులో ఎవరు కూడా అలాంటి తప్పులు చేయకుండా ఉంటారన్నారు. చట్టం సమర్థవంతంగా అమలు కావడానికి ఉద్దేశించిన వివిధ కమిటీలను సమర్థవంతంగా పనిచేసేలా రూపొందించాలని ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ నైతిక విలువల గురించి నీతులు చెప్పడమే కాదు వాటిని మనం పాటించినప్పుడే సమాజంలో ప్రతి ఒక్కరూ సంస్కారవంతమైన జీవనాన్ని గడపడానికి అవకాశం ఉంటుందన్నారు. మన ప్రవర్తన, చేసే ప్రతి పని మంచిదై ఉండి భవిష్యత్తు తరాలకు ఆదర్శవంతంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రస్తుతం పిల్లలు, యువతకు మనం ఏమైనా మంచి విషయాలు చెప్పినప్పుడు కొందరు వినడం లేదంటే అందుకు గల కారణాలపై విశ్లేషించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చెడు మార్గాన్ని ఎంచుకున్నప్పుడు కలిగే పరిణామాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకొని జాగ్రత్తగా ఉంటే ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించిన వాళ్ళమవుతామని తెలిపారు. మహిళల సంక్షేమానికి ఉద్దేశించిన చట్టాలపై విస్తృతమైన ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పోస్ చట్టం కట్టుదిట్టంగా అమలు కావడానికి సహకరించేందుకు ఏర్పాటు చేస్తున్న కమిటీలు నిబద్ధతతో పనిచేస్తూ ముందుకెళ్లాలన్నారు. మహిళలపై లైంగిక వేధింపులను సమూలంగా నిర్మూలించేందుకు కమిటీ సభ్యులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టరు పిలుపునిచ్చారు. అనంతరం పోస్ చట్టం - 2013 పై రూపొందించిన గోడ పత్రికలను ముఖ్య అతిధులు పలువురు జిల్లా అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ సునంద, ఇతర జిల్లా అధికారులు, వివిధ మండలాల తహసిల్దార్లు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భవన నిర్మాణ పనులు గడువులోగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 23 (నినాదం):** జిల్లాలో కొనసాగుతున్న ప్రభుత్వ భవన నిర్మాణ పనులు, పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణ పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో జిల్లాలో పెండింగ్ లో ఉన్న వివిధ నిర్మాణ పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన మండలాల్లో తహశీల్దార్ కార్యాలయ భవన నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఏదుల, శ్రీరంగాపూర్, రేవల్లి మండలాల్లో జరుగుతున్న తహశీల్దార్ కార్యాలయ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జూ= నిధులతో మంజూరు అయిన పనుల్లో ఇంకా గ్రౌండింగ్ కానివి వెంటనే ప్రారంభించి మార్చి 10వ తేదీలోపు పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో నిర్మించాలని తలపెట్టిన నూతన ఎస్సీ హాస్టల్ భవన నిర్మాణ పనులను మార్చి 15వ తేదీ కల్లా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇక ?జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్ సౌకర్యం తప్పనిసరిగా ఉండాలని, ఇందుకోసం ఈ జీ ఎస్ కింద అవసరమైన చోట వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. పాఠశాలల్లో కిచెన్ షెడ్లు, టాయిలెట్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలని, ఎక్కడైతే అవసరం ఉందో అక్కడ వెంటనే నిర్మాణాలను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ?మార్చి నెలాఖరు కల్లా ఈ పనులన్నీ సంపూర్ణంగా ముగియాలని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణ పనులను కూడా వేగంగా పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ విజయ్ కుమార్, డిఆర్డిఓ ఉమాదేవి, డీఈవో అబ్దుల్ ఘని, ఎల్డిఎం శివ కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలు అధికారికంగా ఎదగడం పట్ల వివక్షనా...?

- ఎంపీ హోదాలో ఉండి ఇలా చేయడం సిగ్గుచేటు..?
- వెలమ.. దొరల రెడ్ల పాలనలో " బీసీలను బానిసలుగా మారుస్తున్నారు



**దుబ్బాక, , ఫిబ్రవరి 23 (నినాదం):** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎలక్షన్లలో నీలం మధు ముదిరాజ్ సతీమణి నీలం కవిత ముదిరాజు చైర్మన్ పదవి రాకుండా ఎక్స్ అపేసియా ఓటు వేసి నీలం మధు ముదిరాజ్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ నుండి నాపై పోటీ చేసినందుకే నేను బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయడం జరిగిందని పత్రిక ముఖంగా తెలపడంతో ఒక బీసీ బిడ్డ చైర్మన్ కాకుండా అడ్డుకున్నందుకు నిరసన తెలపడం జరిగిందని దుబ్బాక నియోజకవర్గం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దివిటి సత్తయ్య ముదిరాజ్ మాట్లాడుతూ... బహుజనులను ఎదగకుండా వెలమ దొరల రెడ్ల పాలనలో బీసీలను బానిసలుగా మార్చుకునేందుకే ఎలాంటి పదవి హక్కులు బహుజనులకు అందకుండా చేస్తున్నారు ఒక ఆడపడుచు మీదనా నీ ప్రతాపం ఒక చైర్మన్ పదవి గురించి ఒక ఎంపీ హోదాలో ఉండి మీరు ఇలా చేయడం సిగ్గుచేటు బహుజనుల ఓట్లతో గెలిచి మీరు ఈరోజు బహుజనులకు అన్యాయం చేస్తున్నారని చెప్పారు మీరు బిజెపి పార్టీలో ఇస్నాపూర్ మున్సిపల్లో ఒక్క కౌన్సిలర్ ను గెలిపించుకున్న దాఖలాలు లేవు మీరు టిఆర్ఎస్ కు మద్దతు తెలిపి ఒక బీసీ మహిళకు చైర్మన్ పదవి రాకుండా చేయడం సిగ్గుచేటు ఇప్పటినుండి మీ వెలమ దొరల రెడ్ల పాలన అంతమయ్యే వరకు మేము నిరసన కార్యక్రమం చేస్తూనే ఉంటాం మీరు నిజాయితీగా ఓటు వేసినట్లయితే ఎంపీ పదవికి రాజీనామా చేసి మళ్లీ ఎలక్షన్లలో పోటీ చేసి పదవిలోకి రండి ఎంపీ ఎలక్షన్లో మీరు దొంగ రాజకీయం చేసి నీలం మధు ముదిరాజ్ కు అన్యాయం చేశారని, ఇలాంటి తప్పుడు పనులకు అమ్ముడుపోయి ఓటు వేసిన రఘునందన్ రావుకు ఇదే చివరి పదవి బిజెపి పార్టీ రఘునందన్ రావుని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకే అని సుద్దపూస మాటలు పలికాడు దుబ్బాకలో మీరు చేసిన అక్రమాలన్నీ బయటకు తీస్తాం దేశం కోసం ధర్మం కోసం అంటూ ఒక న్యాయవాది హోదాలో ఉండి ఇలా అమ్ముడుపోయి ఓటు వేయడం నిన్ను చూసి మీ కార్యకర్తలు సిగ్గుతో తలవంచుకునే పని చేశావాని విమర్శించారు. ఇక నుండి ఉమ్మడి మెదక్ జిల్లాలన్నీ బీసీ సంఘాలు అడుగడుగునా అడ్డుకుంటూ మీ దొంగ రాజకీయ లకు నిరసనలు చేస్తూనే ఉంటా మనీచరించారు.

## నేలకొరిగిన మొక్కజొన్న పంటలు

- రైతుల కంట కన్నీరు
- అకాల వర్షంతో రైతులకు తీవ్ర నష్టం



**దుబ్బాక, , ఫిబ్రవరి 23 (నినాదం):** అకాల వర్షంతో చేతికొచ్చిన మొక్కజొన్న పంటలు నేలకొరకడంతో రైతులు కన్నీటి పర్వతమయ్యారు. పండుగలా కనిపించిన పంట పొలాలు ఒక్కసారిగా వర్షం ధాటికి నేలమట్టమయ్యాయి. సోమవారం సాయంత్రం సమయంలో కురిసిన భీభత్సంగా ఎదురుగాలులతో వచ్చిన వర్షంతో దుబ్బాక మండల పరిధిలోని హబ్షీపూర్,పలు గ్రామాలలో మొక్కజొన్న పంట పూర్తిగా నేలకొరిగి రైతులను ఆవేదనలోకి నెట్టింది. కోతకు సిద్ధంగా ఉన్న మొక్కజొన్న పంట గాలి వానకు తట్టుకోలేక వాలిపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. విత్తనాల నుంచి ఎరువుల వరకు భారీ ఖర్చులు పెట్టిన రైతులు, అప్పులు చేసి సాగు చేసిన పంటలు కళ్లముందే నాశనమవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “ఒక్క వానతో మా కష్టం నీటిలో కలిసిపోయింది” అంటూ పలువురు రైతులు కన్నీరు పర్వతమయ్యారు. ఈదురు గాలులకు పెద్ద మొత్తంలో మొక్కజొన్న పంట నేలకొరిగింది. పంట బాగా ఉండడంతో మంచి దిగుబడి వస్తుందని ఆశించారు. మొక్కజొన్న పంట కోతకు సిద్ధమైన సమయంలో ఒకేసారి ఈదురుగాలులు పంటను దెబ్బతీశాయి. ఈదురుగాలులు అకాల వర్షంతో రైతులకు భారీ నష్టాన్ని మిగిల్చింది. తక్షణమే అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టాన్ని అంచనా వేసి పరిహారం ప్రకటించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## నేషనల్ హైవే పనుల్లో నిర్లక్ష్యం...!

### దుమ్ముతో తీవ్ర ఇబ్బంది పడుతున్న వాహనదారులు



**సిద్దిపేట,ఫిబ్రవరి 23(నినాదం):** నేషనల్ హైవే పనుల్లో జాప్యం వాహనదారులకు శాపంగా మారింది హైవే పనుల్లో భాగంగా హుస్నాబాద్ మండలంలోని పందిళ్ళ గ్రామ సమీపంలో ఏర్పాటు చేస్తున్న టోల్ ప్లాజా వద్ద పక్కనుండి మట్టి రోడ్డుని తాత్కాలికంగా నిర్మించడం జరిగింది. ఆ మట్టి రోడ్డుపై నీటిని చల్లకపోవడం వల్ల భారీ వాహనాలు కార్లు వెళ్లేటప్పుడు బైక్ లపై వెళ్లి వాహనదారులకు ఆ దుమ్ము వల్ల తీవ్ర ఇబ్బంది కలుగుతున్న కూడా. నేషనల్ హైవే కు సంబంధించిన వారు ఎవరూ కూడా పట్టించుకోకపోవడంతో ఆ దుమ్ములోనే వాహనదారులు సతమతమవుతూ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఆ మట్టి రోడ్డుపై ఎప్పటికప్పుడు నీటిని చల్లించాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. అదే మట్టి రోడ్డుపై గుంతలు కూడా ఏర్పడడంతో భారీ వాహనాలు ఆ రోడ్డుపై నుండి ప్రయాణం చేసేటప్పుడు ఎటు పడిపోతాయో అర్థంకాక ఇబ్బందులకు గురవుతున్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం
24 ఫిబ్రవరి
2026


# ఆదర్శ గ్రామాల నిర్మాణంలో వార్డ్ సభ్యుల పాత్ర కీలకం

**నల్లబెల్లి మండలంలో వార్డు సభ్యులు, ఉపసర్పంచులకు శిక్షణ శిబిరం**



**నల్లబెల్లి, ఫిబ్రవరి 23 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం గ్రామాభివృద్ధి లక్ష్యంగా వార్డు సభ్యులు సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని పసరగొండ రవి, మండల పంచాయతీ అధికారి పేర్కొన్నారు. మండలం పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన వార్డు సభ్యులు ఉపసర్పంచుల శిక్షణ శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడంలో వార్డు సభ్యుల బాధ్యత అత్యంత కీలకమని అన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం వార్డు సభ్యుల ప్రధాన కర్తవ్యమని తెలిపారు. శిబిరంలో భాగంగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టము--2018లోని నిబంధనలు, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యుల విధులు అధికారాలపై వివరంగా అవగాహన కల్పించారు. గ్రామపంచాయతీ సమావేశాలు, గ్రామసభల నిర్వహణ, తీర్మానాల ఆమోదం, గ్రామానికి వచ్చే ఆర్థిక వనరుల సమర్థ వినియోగం వంటి అంశాలపై సవివరంగా చర్చించారు. గ్రామ పారిశుధ్యం, పచ్చదనం అభివృద్ధి, చెత్త నిర్వహణ, వీధి దీపాల సంరక్షణ, తాగునీటి సరఫరా, ప్రజాపనుల అమలు వంటి అంశాల్లో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామంలోని సహజ వనరులు, మానవ వనరులను సమర్థంగా వినియోగించి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. గ్రామసభలను క్రమం తప్పకుండా నిర్వహించడం ద్వారా ప్రజల, అభిప్రాయాలను సేకరించి అభివృద్ధి కార్యక్రమాలను రూపుదిద్దాలని సూచించారు. పారదర్శకత, బాధ్యతాయుతమైన వ్యవహారం గ్రామపాలనలో కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ అభిద్ అలీ, టీఓటీ సుధాకర్, రమేష్, రాజు, నరేష్ తదితరులు, వివిధ గ్రామాల ఉపసర్పంచులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ శిక్షణ కార్యక్రమం



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 23 (నినాదం): ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామాన్ని ఎంపిక చేశారు. ఈ గ్రామానికి చెందిన 125 మంది రైతుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి పద్మ ఆధ్వర్యంలో వ్యవసాయ విస్తరణ అధికారి క్రిసోలైట్, సీఆర్పీ మంద సుజాత, కొట్ట రేణుక పాల్గొని రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కాత రూపా వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి, అక్కడ రైతులకు ద్రవజీవామృతం తయారీ విధానం, ప్రకృతి వ్యవసాయంలో ఉపయోగించే పద్ధతులపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. ఈ శిక్షణ ద్వారా రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, తక్కువ ఖర్చుతో సాగు చేయడం సాధ్యమవుతుందని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమానికి గ్రామానికి చెందిన రైతులు అధిక సంఖ్యలో హాజరై శిక్షణను సద్వినియోగం చేసుకున్నారు.

# సీపీఎస్ డీఏ బకాయిలు వెంటనే చెల్లించాలి



**ఓపీఎస్ అమలు చేయాలి**

**ధర్మపురి ఫిబ్రవరి 23(నినాదం) :** రాష్ట్రంలోని సీపీఎస్ ఉద్యోగులకు రావాల్సిన డీఏ వాయిదాల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని జిల్లా అధ్యక్షుడు గంగాధరి డిమాండ్ చేసారు. జిల్లా వ్యాప్తంగా డీఏ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు కార్యాచరణ చేపట్టారు సారంగాపూర్ మండల కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన పాఠశాల సముదాయ సమావేశంలో సీపీఎస్ ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలం గాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేష్ మాట్లాడుతూ, సీపీఎస్ ఉద్యోగులకు రావాల్సిన డీఏలను వాయిదాల రూపంలో చెల్లించడం అన్యాయమని మండిపడ్డారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిల మొత్తం సుమారు రూ.1200 కోట్లకు చేరుకుం దని, దీనివల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ధరల పెరుగుదల నేపథ్యంలో డీఏలు సకాలంలో అందకపోవడం వల్ల కుటుంబ పోషణే భారంగా మారిందన్నారు. ప్రభుత్వం ప్రతి నెల విడుదల చేస్తున్న రూ.700 కోట్ల నిధుల్లో భాగంగా ఫిబ్రవరి నెలలో తప్పనిస రిగా సీపీఎస్ డీఏ బకాయిలకు ప్రత్యేక కేటాయింపు చేయాలని డిమాండ్ చేశారు. వాయిదాల సంఖ్యను పెంచుతూ ఉద్యోగులను నిరీక్షణలో ఉంచడం తగదని, ప్రభుత్వం వెంటనే స్పష్టమైన చెల్లింపు షెడ్యూల్ ప్రకటించాలని కోరారు. అలాగే గత ఎన్నికల హామీ మేరకు పాత పెన్షన్ విధానం అయిన (ఓపీఎస్)ను తెలంగాణలో అమలు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సీపీఎస్ విధానంతో ఉద్యోగుల భవిష్యత్తు అస్థిరంగా మారిందని, రిటైర్మెంట్ తర్వాత భద్రత లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓపీఎస్ అమ లు చేయడం ద్వారా ఉద్యోగులకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. సీపీఎస్ సమస్యలు పరిష్కారం కాని పక్షంలో ఉద్య మాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ ప్రసాద్, జకిలేటి శ్రీనివాస్, శంకర్, శ్రీనివాస్, ప్రవీణ్, ఉమేష్, మురళి, మునీందర్, రాజు, శ్రవణ్, నవీన్, రేఖ, హేమలత, శ్రీలత, వాసవి తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

**మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్**



**కల్వకుర్తి, ఫిబ్రవరి 22 (నినాదం) :** విద్యార్థినీలు మంచిగా చదువుకొని ఉద్యోగంలో స్థిరపడినప్పుడే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ అన్నారు. సోమవారం కల్వకుర్తి మున్సిపల్ పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల కళాశాలలో మానవతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షల సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యకు ప్రముఖ స్థానం ఉందని, విద్యావంతులకు మాత్రమే సమాజంలో గౌరవం కీర్తి ప్రతిష్టలు లభిస్తున్నాయని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలోని పేద విద్యార్థులను విద్యావంతులం చేయాలని సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మానవతా ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ రమ్య సౌజన్య, సీనియర్ జర్నలిస్ట్ దేవికా రెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ యామిని, కౌన్సిలర్ లు చిమ్ముల లలిత, కుడుముల అస్మిత, లెక్చరర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

**ఇల్లులేని వారికీ ఎమ్మెల్యే సహకారంతో గృహాలు మంజూరు చేయిస్తా**

**మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్**



**కల్వకుర్తి, ఫిబ్రవరి 22 (నినాదం) :** పట్టణంలోని 7వ వార్డులో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ రత్న మాల మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి అండగా నిలుస్తుందని అన్నారు.అలాగే మున్సిపాలిటిలోని అన్ని వార్డులలో అర్హులైన వారందరికీ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎఈ ఎస్ కవిత, వార్డ్ ఆఫీసర్ నాగేంద్ర ,మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, మాజీ వార్డ్ మెంబర్ సామ బంగారి,కాలనీ వాసులు రావుల చెన్నకేశవులు, పంబాల అంజన్ కుమార్, పంబాల బాలరాజ్, రావుల శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# ఇళ్ల స్థలాలు తిరిగి కేటాయించాలంటూ ఎస్టీ కుటుంబాలు వినతి



**అశ్వాపురం, ఫిబ్రవరి 23:(నినాదం) :** మండల పరిధిలోని ఆనందపురం గ్రామానికి చెందిన ఎస్టీ కుటుంబాలు తమ ఇళ్ల స్థలాలు తిరిగి కేటాయించాలని అధికారులను కోరుతూ వినతి పత్రం సమర్పించాయి. గ్రామానికి చెందిన ముర్రం సమ్మయ్య (సర్పంచ్) సహా సుమారు 30 ఎస్టీ కుటుంబాలు తెలిపిన వివరాల ప్రకారం, తాము 1974 వరకు ఆనందపురం సమీపంలోని టేకులగూడెం అనే చిన్న గ్రామంలో నివసించేవారమని తెలిపారు. అనంతరం అప్పటి ప్రభుత్వం తమకు ఆనందపురం గ్రామంలో సుమారు 4 ఎకరాల భూమిని నివాస స్థలాల కోసం కేటాయించిందని పేర్కొన్నారు. తాము అక్కడికి మారిన తర్వాత కొంతకాలం ఆ భూమి ఖాళీగా ఉండటాన్ని అదనుగా భావించిన గ్రామానికి చెందిన కొందరు రైతులు ఆ భూమిని తమ పేర్లపై నమోదు చేసుకున్నారని ఆరోపించారు. ప్రస్తుతం ఆ భూమి వారి పేర్లలోనే నమోదై ఉందని తెలిపారు.కావున సంబంధిత అధికారులు పూర్తి స్థాయి విచారణ చేపట్టి, ప్రభుత్వ ఆదేశాల మేరకు తమకు కేటాయించిన ఇళ్ల స్థలాలను తిరిగి తమ పేర్లపై నమోదు చేసి న్యాయం చేయాలని ఎస్టీ కుటుంబాలు ఎమ్మార్వో మరియు ఎమ్మెల్యేను కోరారు.ఈ అంశంపై అధికారులు సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

# అక్రమ గంజాయి పెంపకంపై పోలీసుల దాడి : వ్యక్తి అరెస్ట్

**మల్లాపూర్, ఫిబ్రవరి 23 (నినాదం):** అక్రమంగా గంజాయి సాగు చేస్తున్న వ్యక్తిని మల్లాపూర్ ఎస్సై అనిల్ అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై అనిల్ తెలిపిన వివరాల ప్రకారం మల్లాపూర్ గ్రామ శివారులోని కనక సోమేశ్వర పౌల్ట్రీ ఫామ్ పక్కనగల ఖాళీ స్థలంలోని మొక్కజొన్న చెట్ల మధ్య ఆత్రం లక్ష్మణ్ తండ్రి బాపూరావు గంజాయి పండిస్తున్నాడని సమాచారంతో సోమవారం అట్టి ప్రదేశానికి వెళ్లి తనిఖీ చేసినట్టు తెలిపారు. అక్కడ మొక్కజొన్న చెట్ల మధ్య 4 గంజాయి చెట్లు గుర్తించినట్టు తెలిపారు. ఆత్రం లక్ష్మణ్ తండ్రి బాపూరావు,,ఇప్పల్ దరి( గ్రా) అదిలాబాద్ (జిల్లా )పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా గత ఆరు నెలల నుండి నల్ల నారాయణరెడ్డి కి సంబంధించిన కనక సోమేశ్వర పౌల్ట్రీ ఫామ్ పనిచేస్తున్నానని అతనికి తన గ్రామంలో ఉన్నప్పుడు గంజాయి తాగడం అలవాటు తెలిపారు. అమ్మడం కోసం గ్రామం నుండి గంజాయి విత్తనాలు తెచ్చుకొని ఇక్కడ పండిస్తున్నానడానీ తెలిపారు. ఆ గంజాయి మొక్కలను సీజ్ చేసి ఆత్రం లక్ష్మణ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై అనిల్ తెలిపారు

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**సురక్షితంగా ఇల్లు చేరాలి : ఎస్సై దివ్య**



**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 23 (నినాదం):** రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించి ప్రమాదాలకు గురికాకుండా ఉండాలని వంగర ఎస్సై దివ్య అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగళపల్లి గ్రామంలో సోమవారం రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై దివ్య మాట్లాడుతూ, వాహనం నడుపుతున్న సమయంలో సెల్‌ఫోన్‌లో మాట్లాడకూడదని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. అలాగే ఎలుకతుర్తి--సిద్దిపేట జాతీయ రహదారిపై వంగర పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగళపల్లి నుంచి రాంనగర్ వరకు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దివ్యతో పాటు కానిస్టేబుల్ యాదగిరి, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెండింగ్ జీతాలు చెల్లించాలి

**ఖమ్మం కలెక్టరేట్ వద్ద సిఐటియు ధర్నా**



**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 23:(నినాదం) :** తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం అన్ని కలెక్టరేట్ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించారు. ఇందులో భాగంగా ఖమ్మం జిల్లా కలెక్టరేట్ వద్ద కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పెరుమాళ్ళపల్లి మోహన్ రావు మాట్లాడుతూ, పంచాయతీ వర్కర్స్‌కు గత రెండు నెలలుగా జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనాన్ని రూ.26 వేలకు పెంచాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా పంచాయతీ వర్కర్స్‌కు డైరెక్ట్ గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, రూ.10 లక్షల భీమా సౌకర్యం కల్పించాలని, విధుల్లో మృతి చెందిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం కలెక్టర్ అనుదీప్, డిపిఒ రాంబాబుకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, రాంబాబు, పుల్లయ్య, రమేష్, నారాయణ, జగ్గయ్య, శ్రీవారి శ్రీనివాసరావు, ధర్మేందర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ స్కూల్‌లో ఘనంగా అన్యువల్ స్పోర్ట్స్ మీట్..




**జమ్మికుంట, ఫిబ్రవరి 23 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని కాకతీయ ఈ టెక్నో స్కూల్లో నర్సరీ నుండి 9వ తరగతి వరకు అన్యువల్ స్పోర్ట్స్ మీట్ ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని కాకతీయ హైస్కూల్లో నర్సరీ నుండి 9వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు అన్యువల్ స్పోర్ట్స్ మీట్స్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్న క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిచి ప్రథమ ద్వితీయ బహుమతులను తెలుసుకున్నారు. గెలుపొందిన విద్యార్థులకు విద్యాసంస్థల అధినేత అవిరినేని సుధాకర్ రావు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు శారీరక మానసిక ఉల్లాసం కలిగేందుకు క్రీడలు నిర్వహించడం జరిగిందని కాకతీయ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతో పాటు రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో బహుమతులను గెలుపొందడం జరిగిందని పేర్కొన్నారు. విద్యార్థుల యొక్క సర్వతోముఖాభివృద్ధి కాకతీయ విద్యాసంస్థల యొక్క లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నుల బహుకరణ...



**ఆర్మూర్, ఫిబ్రవరి 23(నినాదం ):** బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం రోజున జగన్ యువసేన ఆధ్వర్యంలో ఉప్పులూరుకు చెందిన అవారి సుభాష్ నాయకత్వంలో, ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను , పెన్నులను జగన్ యువసేన నాయకులు బహుకరించారు. ఈ సందర్భంగా జగన్ యువసేన నాయకులు ఆవారి సుభాష్ మాట్లాడుతూ, ఈనెల 25 నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు జగన్ యువసేన ద్వారా పరీక్ష ప్యాడ్స్ లను, పెన్నులను అందజేయడం జరిగింది అని, అదేవిధంగా పరీక్షల్లో బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులై కళాశాలకు, తల్లిదండ్రులకు, కమ్మర్ పల్లి మండలానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు కోరారు. అదేవిధంగా వచ్చే విద్యా సంవత్సరానికి కళాశాలకు 20 డ్యూయల్ డెస్క్ బెంచ్ లు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగన్ యువసేన నాయకులు సాజిద్, అమీర్, రాజకుమార్, దిలీప్ , మహేష్, అనిరుద్, అఖిలేష్, చోటు, నితీష్, అజయ్, రాజేష్, సాయి తేజ ,అరవింద్ ,సందీప్, అక్షయ్ పాల్గొన్నారు. కళాశాల విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నుల వితరణ చేసినందుకు కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మధు కుమార్, అధ్యాపకులు వైష్ణవి, వెంకటేష్, గంగాధర్, గంగారాం మహేందర్, శ్రీహరి, మురళీకృష్ణ,ఆనంద్ , అనుదీప్ స్వాతి, సుమతి , హర్షిత లు వైయస్ జగన్ యువసేన సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సీసీ డ్రైనేజ్ పనులను ప్రారంభించిన గ్రామ పాలకవర్గ సభ్యులు



**ఆర్మూర్, ఫిబ్రవరి 23-( నినాదం):** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని సుంకెట్ గ్రామంలో సోమవారం రోజున స్థానిక సర్పంచ్ మాక్లూర్ వనజ నర్సా గౌడ్ అలియాస్ అబ్బాస్ గౌడ్, ఉప సర్పంచ్ ఆకుల రాజేష్, వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.సీ. గంగాధర్, కార్యదర్శి, కారోబార్ నూతన సీసీ డ్రైనేజీ నిర్మాణం పనులకు పూజా కార్యక్రమాలు నిర్వహించి, భూమి పూజ చేసి నూతన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన జి.పి. పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ, గత రెండేళ్లుగా గ్రామాలలో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామాలు అభివృద్ధిలో కుంటూ పడ్డాయని, సీఎం రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించడంతో, మళ్లీ గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో, బాల్కొండ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సునీల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని ఆదర్శ అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుదీర్ నాయక్, పలువురు కాంగ్రెస్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం


పసికందు మృతి ఘటన

## నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి

బీసీ హక్కుల సాధన సమితి మండల కన్వీనర్ వైనాల వీరస్వామి డిమాండ్




**నల్లబెల్లి, ఫిబ్రవరి 23 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నాగర్ కర్నూల్ జిల్లాలోని కుమ్మేర మల్లన్న జాతరలో చోటుచేసుకున్న దాడి ఘటన తీవ్ర కలకలం రేపింది. జాతర సందర్భంగా బహుజనులపై దాడి చేసి రెండు నెలల పసికందు మృతి చెందిన ఘటనపై హత్యానేరం నమోదు చేసి నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని బీసీ హక్కుల సాధన సమితి మండల కన్వీనర్ వైనాల వీరస్వామి డిమాండ్ చేశారు.మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, లక్షలాది భక్తులు పాల్గొనే జాతరలో ప్రతి భక్తుడి వద్ద రూ.100 చొప్పున వసూలు చేస్తూ రశీదులు ఇవ్వకుండా అక్రమ వసూళ్లు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ విషయమై ప్రశ్నించిన మహిళ కీర్తి, ఆమె తల్లి చంద్రకళపై దాడి చేసి దర్శనం చేయకుండా బయటకు పంపించారని తెలిపారు.ప్రశ్నించిన కీర్తి సోదరుడు గణేష్‌ను కొబ్బరికాయల గదిలో బంధించి గంటలపాటు కొందరు వ్యక్తులు దాడి చేశారని ఆరోపిం చారు.ఈసందర్భంగా జరిగిన తోపులాటలో రెండు నెలల పసికందు తీవ్రంగాగాయపడి మృతి చెందినట్లు బాధితులు పేర్కొంటున్నారని తెలి పారు.ఈఘటన మానవత్వాన్ని మించిపోయిన దారుణమని ఆయన ఆవే దన వ్యక్తం చేశారు.బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా వెంటనే హత్య కేసు నమోదు చేసి బాధ్యులైన వారిని అరెస్ట్ చేయాలని, ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని కోరారు. బాధితులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాలు కలిసి ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల సాంబరావు, అణగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు పరికి కోర్నేలు, సిపిఐ మండల కార్యదర్శి కడియాల క్రాంతి కుమార్, సిపిఎం మండల నాయకుడు బొడిగె సమ్మయ్య, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు మాటూరి హరీష్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కోడూరి పరశురామ్ గౌడ్..




జమ్మికుంట, ఫిబ్రవరి 23 (నినాదం): వీణవంక మండలంలోని కొండపాక గ్రామానికి చెందిన గట్టు ఐలయ్య ఇటీవల మృతిచెందగా మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోడూరి పరశురామ్ గౌడ్. మండలం లోని కొండపాక గ్రామానికి చెందిన గీత కార్మికుడు ఇటీవలగట్టు అయిలయ్య తాటి చెట్టు పైనుండి ప్రమాదవశత్తు జారీపడి మృతుడి చెందగా వారి కుటుంబ సభ్యులను సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోడూరి పరుశరామ్ గౌడ్ప రామర్షించారు. మృతిని చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, మృతి కి గల కారణాలను అడిగితెలుసుకున్నారు.మృతి చెందిన కుటుంబానికి పది లక్షల రూపాయలను అందించాలని డిమాండ్ చేశారు. ప్రతి గీత కార్మికుడుకి పూర్తి స్థాయిలో సేఫ్టి మోకులు ఇవ్వాలని కోరారు. వారి వెంట జిల్లా అధ్యక్షులు బుర్ర పరుశరామ్ గౌడ్, ఉపాధ్యాక్షుడు బుర్ర నర్సయ్య గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రాజల్లు గౌడ్, డివిజన్ అధ్యక్షుడు రాజారాం గౌడ్,మండల అధ్యక్షుడు తిప్పని సమ్మయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు మ్యాద గోని మొగిలి, ఇల్లందకుంట ఉపాధ్యాక్షుడు మోతుకూరి శ్రీనివాస్,గీత కార్మికులు గట్టు స్వామి, గట్టు మధు, మ్యాడగోని శ్రీనివాస్,ఉయ్యాల రాజు, చింతల సమ్మయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఐజకు ఫైర్ స్టేషన్ మంజూరు కొరకు

## కలెక్టర్ కి వినతి పత్రం అందజేత

కలెక్టర్ సానుకూల స్పందన




**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 23( నినాదం):** జోగులాంబ గద్వాల జిల్లా, ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదం 5 కోట్ల రూపాయలు కంటే ఎక్కువ నష్టానికి దారితీసింది. అయితే ఇలాంటి సంఘటనలు ఐజ మండలం మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో చాలా అగ్ని ప్రమాదాలు జరిగాయి. కానీ ఆస్తి నష్టం జరగకుండా కాపాడలేకపో యాం. దీనికి కారణం ఐజ పట్టణంలో ఫైర్ స్టేషన్ లేకపోవడమే.ఈ ఫైర్ స్టేషన్ కోరిక లేక డిమాండ్ ఇప్పటిది కాదు కొన్ని సంవత్సరంల దగ్గర నుంచి ఐజ మండలంలోని ప్రజా సంఘాలు, అఖిలపక్ష కమిటీ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కుల సంఘాలు ఆవేదనతో కూడిన అభ్యర్థనలు ముఖాముఖి, వ్రాతపూర్వకంగా చాలా సార్లు కలెక్టర్ కి స్థానిక పాలకులకు తెలిపారు. ఐజ మండలం గద్వాల తాలూకాలో ఉన్నప్పటి నుండి ఐజ మండలము అలంపూర్ నియోజకవర్గంలో కలిసి ఎస్సి నియోజకవర్గం అయిన దగ్గర నుండి కూడా ప్రజలు ఈ డిమాండ్ ని కోరు తూనే ఉన్నారు. ఎన్నికలు జరిగిన ప్రతిసారి ఎన్నికలలో నిలబడిన అభ్య ర్థులు తప్పకుండా ఫైర్ స్టేషన్ మంజూరు చేస్తామని చెప్పి ప్రజల ఓట్లు వేయించుకున్నారే తప్ప నేటి వరకు వాటిని అమలుపరిచే విషయంలో వెనుకబాటు ఉందని మేము ఆవేదన పడుతున్నాం. ఐజ మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఉండడం వల్ల ఐజ మండలమే కాక చుట్టూ ఉన్న మండలాలు మల్దకల్, గట్టు, వడ్డేపల్లి, రాజోలి మండలాలకు అనువుగా ఉంటుందని అధికారులు గుర్తించాలని కోరుచున్నాము.లిఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రజా సంఘ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, అఖిలపక్ష కమిటీ నాయకులు వివిధ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మళ్లీ గులాబీ జెండా ఎగరేలా సమన్వయంతో పని చేయాలి.

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.

కొందరు నాయకులు పార్టీని విడినంత మాత్రాన పార్టీకి నష్టం లేదు.



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 23 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన డివిజన్ స్థాయి బిఆర్ఎస్ పార్టీ సమన్వయ సమావేశానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో పార్టీ గెలుపుకై చేపట్టవలసిన చర్యలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ అన్నిటికంటే గొప్పదని, క్యాడర్ ముఖ్యమని, కొందరు నాయకులు పార్టీని వీడినంత మాత్రానా పార్టీకి నష్టం లేదని పేర్కొన్నారు. నాయకునితో సంబంధం లేకుండా పార్టీ ప్రకటించిన అభ్యర్థి గెలుపుకై ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయముతో పనిచేయడం వల్లనే గత 12 ఏళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ తో పాటు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను, అన్ని వర్గాల ప్రజలను సంక్షేమ పథకాలు అందిస్తూ అభివృద్ధి చేశామని అన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి నూకలు చెల్లాయని, మూడుసార్లు ప్రజలు వారిని ఛీ కొట్టినా బుద్ధి రాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో నాయకులు, కార్యకర్తలు లేరని మన పార్టీకి చెందిన నాయకులను ప్రలోభాలకు గురి చేస్తూ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం హేయమైన చర్య అని అన్నారు.గత 12 ఏళ్ల కాలంలో నియోజకవర్గంలోని అన్ని డివిజన్లతో పాటు కుత్బుల్లాపూర్ డివిజన్లోని అన్ని కాలనీలలో మౌలిక వసతులను కల్పిస్తూ అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో కూడా డివిజన్లోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని, చేసిన అభివృద్ధిని ప్రజలకు గుర్తుచేస్తూ రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపుకు ప్రతి నాయకులు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్తకు అండగా పార్టీ ఉంటుందని, రాబోయే రోజుల్లో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం లభిస్తుందన్నారు.

గత 12 ఏళ్ల కాలంలో ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందిస్తూ, నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరచామని, రాబోయే రోజుల్లో కూడా నియోజకవర్గంలో అభివృద్ధి చెందాలంటే గతంలో పనిచేసిన మాదిరిగానే అదే స్పూర్తితో పట్టుదలగా పనిచేసి మళ్లీ గులాబీ జెండా రెపరెపలాడేలా ప్రతి నాయకుడు కార్యకర్త పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి , సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కిషోర్ చారి, వివిధ కాలనీలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని అభినందించిన జి పి పాలకవర్గ సభ్యులు, ఎంపీడీవో



**ఆర్మూర్, ఫిబ్రవరి 23(నినాదం):** బాల్కొండ నియోజకవర్గం తిమ్మాపూర్ గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసిన జాతీయ సేవా పథకం కింద మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు, ప్రిన్సిపాల్,టి. పెద్దన్న, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి, మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మర్రిపల్లి భూపతి, అధ్యాపక బృందాన్ని సోమవారం రోజున వారం రోజులపాటు తిమ్మాపూర్ గ్రామంలో మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యపక బృందం సభ్యులు, జాతీయ సేవా పథకం కింద గ్రామంలో పలు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించి, ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోర్తాడ్ మండల ఎంపీడీవో,తిరుమల, స్థానిక సర్పంచ్ పుప్పల నరేష్, ఉప సర్పంచ్ తుపాకుల సదానందం గౌడ్, వార్డు సభ్యులు, కార్యదర్శి మైపాల్, కారోబార్ సుదర్శన్ లు జాతీయ సేవా పథకంలో సేవా కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని సన్మానించి, అభినందించి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో తిరుమల, మండల ఎం.పీ.ఓ.శ్రీధర్,స్థానిక సర్పంచ్ ఉప్పల నరేష్, ఉప సర్పంచ్ సదానందం గౌడ్ లు మాట్లాడుతూ, మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో విద్యార్థులు, జాతీయ సేవా పథకంలో అధ్యాపకులు, కార్పొరేట్ కళాశాలలకు దీటుగా విద్యార్థులకు విద్యాబోధన చేయడమే కాకుండా, క్రీడలలో రాణించేలా కృషి చేస్తూ, మరోపక్క జాతీయ సేవా పథకం కింద విద్యార్థులు గ్రామాలలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, జిల్లాలోని కళాశాలలకు మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళాశాల ఆదర్శంగా నిలిచిందని అన్నారు.

జాతీయ సేవ పథకంలో ఎన్ఎస్ఎస్ సమాజా సేవలో చిత్తశుద్ధితో కృషి చేయడం చిత్తశుద్ధితో గ్రామాలను అందంగా తీర్చిదిద్దడం ప్రోగ్రాం ఇన్చార్జి అధికారి, ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు దిగ్విజయంగా రాణించడం పట్ల వారు ప్రశంసలు కురిపించారు. ప్రోగ్రాం అధికారి మరిపల్లి భూపతి మాట్లాడుతూ, మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకంలో పలు గ్రామాలలో ఇప్పటివరకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. తిమ్మాపూర్ గ్రామాన్ని ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వారం రోజులపాటు వాలంటీర్లుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రత, పారిశుద్ధ్యం గ్రామంగా తీర్చిదిద్దునందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు విద్యా, క్రీడల లో రాణిస్తూ, సమాజ సేవను గ్రామాలలో చేయడం వల్ల విలువలను పెంపొందించడం జరుగుతుందని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి మరింత సేవా కార్యక్రమాలు అందించాలని వారు కోరారు. సేవలందించిన విద్యార్థులకు, అధ్యాపక బృందానికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

## విద్యుత్ మీటర్లు మంజూరు చేయాలి

నిషేధిత జాబితాల నుండి సర్వే నెంబర్లను తొలగించాలి.

ఎమ్మెల్యే కేపీ వివేకానందుకు వినతిపత్రం అందజేసిన పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ బృందం.



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 23 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని అనేక ప్రాంతాలలో ప్రభుత్వ స్థలాలలో స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకొని నివాసముంటున్న పేద ప్రజానీ కానికి అవసరమైన విద్యుత్ మీటర్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ వివేకానందుకు పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్, అతని బృందం కలిసి వినతి పత్రం అందజేశారు. వారు అందించిన వినతి పత్రంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు,కె.పి.వివేకానంద తో మనవి చేయునది గత 30, 40 సంవత్సరాల క్రితం వివిధ బస్తీల్లో ప్రభుత్వ, అసెండ్ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకోవడంతో గత కాంగ్రెస్, టిడిపి, టిఆర్ఎస్,ప్రభుత్వాలు పట్టాలి ఇవ్వడం, సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, విద్యుత్ సౌకర్యం కల్పించిందన్నారు. దశాబ్దాల కాలం గడిచిపోవడంతో కుటుంబాలు పెరిగి వాటిని రెండు, మూడు కుటుంబాలుగా విభజించుకున్న సందర్భంలో ఆ కుటుంబాల నివాసాలకు కావలసిన విద్యుత్ మీటర్లు విద్యుత్ శాఖ అధికారులు మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ స్థలాలలో నిరుపేదలు నివసిస్తున్న ఆ భూముల సర్వే నెంబర్లు నిషేధిత జాబితాలో పెట్టి రిజిస్ట్రేషన్ జరగకుండా ఉన్నాయి. ప్రభుత్వం వారి బాధలు గ్రహించి వారికి నోటరీ పై విద్యుత్ మీటర్లు మంజూరి చేసే విధంగా ప్రభుత్వం ఇచ్చిన జీవోలు సవరించాలని కోరారు. సాయిబాబా నగర్, సూరారం కాలనీ, వాజ్పేయి నగర్, శివాలయం నగర్, కృష్ణానగర్ మొదలగు బస్తీల ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిరుపేద నివసిస్తున్న గృహాలకు అవసరమైన విద్యుత్ మీటర్లు మంజూరు చేయకపోవడంతో ఒకటే మీటర్ పై రెండు మూడు కుటుంబాలు కలిసి ఉన్న ఒక్క విద్యుత్ మీటర్ను వినియోగించుకోవడంతో విద్యుత్ యూనిట్లు అధికమై భారీ స్థాయిలో విద్యుత్ బిల్లులు వస్తున్నాయని, కొన్ని సందర్భాలలో వోల్టేజ్ సమస్యలతో విద్యుత్ మీటర్లు సైతం కాలిపోతున్నాయని వినతి పత్రంలో వివరించారు. ప్రభుత్వం భూమిలో 75% సర్వే నంబర్లు ఇల్లు నిర్మించుకున్నట్లయితే అట్టి సర్వే నెంబర్లు నిషేధిత జాబితాల నుండి తొలగించాలని లేనిచో 59,166 జీ ఓ ద్వారా కన్వెన్షన్ డి డి చేయాలని తెలిపారు. 25 సంవత్సరాల నుంచి జీవిస్తున్న వారికి నేటికీ విద్యుత్ మీటర్లు మంజూరు చేయమని విద్యుత్ శాఖ అధికారులు చెప్పడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఉచిత బస్సు, కరెంటు, డబ్బులు వసూలు కొరకా ప్రభుత్వం బీద వారి పైన ఉక్కు పాదమా అర్థం కావడం లేదన్నారు. ఇకనైనా ప్రభుత్వ స్థలాలలో నివాసాలు ఏర్పరచుకొని నివసిస్తున్న నిరుపేదలపై రాష్ట్ర ప్రభుత్వం కనికరం చూపేలా అసెంబ్లీలో చర్చించి చట్టబద్ధత తెచ్చే విధంగా ప్రయత్నం చేయాలని వివిధ బస్తీలకు చెందిన ప్రజలు, కోరుకుంటున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానందు మాట్లడుతూ, సంబంధిత అధికారులతో, చర్చజరుపుతానని, కానిచో, అసంబ్లీ లో చర్చిస్తానని భరోసా ఇచ్చినట్లు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు,పర్యావరణ ప్రేమికుడు,కోల రవీందర్ ముదిరాజు గారు, కె, సంధిప్ కుమార్ గోపాలరెడ్డి, శేషు, గణపతి, యల్, కృష్ణ, పాల్గొన్నారు.

గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి

## రైతులకు నీరును అందిస్తాం

ఆత్మ కమిటీ చైర్మన్ జంగాపల్లి ఐలయ్య

**సిద్దిపేట ఫిబ్రవరి 23,(నినాదం):** రానున్న రోజుల్లో మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గాన్ని గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా సస్యశ్యామలం చేయబోతున్నామని. దాదాపుగా లక్ష ఆరువేల ఎకరాలకు నీరును అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుంది అని కాలువల విషయంలో కూడా ఇప్పటికే ప్రభుత్వం ద్వారా డబ్బులు కూడా విడుదల చేయడం జరిగిందని. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి అయితే హుస్నాబాద్ ప్రాంతం పాడి పంటలతో సుభిక్షం కాబోతుంది అని మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చిన మాటని నిలబెట్టుకునే విధంగా ముందుకు వెళ్తున్నారు అని ఆత్మ కమిటీ చైర్మన్ జంగపల్లి ఐలయ్య ఒక ప్రకటనలో తెలిపారు.



## ముస్లిం సమాజాన్ని తప్పు తోవా పట్టిస్తే సహించేది లేదు




**సిద్దిపేట ఫిబ్రవరి 23,(నినాదం) :**సిద్దిపేట ముస్లిం సమాజాన్ని ఎవరైనా తప్పు దారి పట్టిస్తే సహించేది లేదని సిద్దిపేట తంజీమ్ సుప్రీం బాడీ ప్రధాని కార్యదర్శి అబ్దుల్ ఖాదర్ హేచ్చరించారు. సోమవారం సిద్దిపేట తంజీమ్ హజ్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడుతూ తంజీమ్ 414/ 2010 రిజిస్ట్రేషన్ రద్దు అయిపోయిందని దానికి బదులు 284/2023 రిజిస్ట్రేషన్ అమలులోకి ఉంటుందన్నారు. సిద్దిపేట ప్రజలు కొంతమంది చేప్తున్నట్టుగా వారి మాటలను పరిగణలోకి తీసుకోవద్దన్నారు. తంజీమ్ షాపింగ్ కాంప్లెక్స్ లలో కిరాయికి ఉన్న వారు తమ కిరాయి ను సిద్దిపేట తంజీమ్ కమిటీ హజ్ హౌస్ లో చెల్లించాలన్నారు. ఫయాజ్, మహమూద్ అలాగే వారితో ఉన్నవారు ఎవరు కూడా కిరాయి వసూలు చేయడానికి వీల్లేదని సిద్దిపేట కోర్టు ఉత్తర్వులు ఇచ్చిందన్న విషయాన్నీ కిరాయి దారులు గమనించలని సూచించారు. వారికి ఎవరు కిరాయి ఇచ్చిన ఇచ్చిన వారే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. తమపై ఆరోపనులు చేస్తున్న వారి వద్ద కమిటీ కి చెందిన ఎలాంటి డాక్యుమెంట్స్ కాని, బ్యాంకు అకౌంట్స్ కాని లేవని వారు తంజీమ్ గురించి మాట్లాడడం అవివేక చర్య అన్నారు. కొంతమంది యువతను వెనుక వేసుకొని వారిని తప్పుతోవ పట్టిస్తు వారి జీవితాలను నాశనం చేయొద్దని హితవు పలికారు. ముస్లిం మత పెద్దలు 1950 లో స్థాపించిన తంజీమ్ను కొంతమంది తమ స్వార్థం కోసం అభాసు పాలు చేస్తున్నారన్నారు...ఇలాంటి చర్యలను సహించేది లేదని హేచ్చరించారు. సమావేశం లో సిద్దిపేట తంజీమ్ కమిటీ అధ్యక్షుడు జియావుద్దీన్ అసిఫ్, సుప్రీం బాడీ సభ్యులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ

## చేయాలని వినతిపత్రం అందచేత



**కమలాపూర్ ఫిబ్రవరి 23 (నినాదం):** మండలంలోని మర్రిపల్లిగూడెం గ్రామంలో గతప్రభుత్వంలో పూర్తికాబడ్డ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులువిద్యుత్ , నీటి ,రోడ్ల సౌకర్యం కల్పించి గ్రామం లోని అర్హులైన నిరుపేదలబ్దిదారులకు పంపకాలు చేయాలని కోరుతూ సోమవారం గ్రామ సర్పంచ్,పాలకవర్గం,హనుమకొండ అడిషనల్ కలెక్టర్ కలిసి వినతి పత్రం అందచేసినట్లుతెలిపారు. అదేవిధంగా ఆర్ డి ఓ ,తహశీల్దార్, ఎంపిడీఓ లకు కూడా వినతి పత్రంఅందచేసినట్లు తెలిపారు. అధికారులు సానుకూలంగా స్పందించారని తెలిపారు.త్వరలోనే టెండర్లు పిలిసి పనులు పూర్తి చేస్తామని తెలిపినట్లు వారుతెలిపారు. అదేవిధంగా అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసి పంపిణి కూడాప్రారంభిస్తామని అధికారులు తెలిపినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ కదురు కవిత తిరుపతి , మాజీ సర్పంచ్ లు ఏలిమి కుమారస్వామి,పోరండ్ల రజిని రమేష్ , ఇనుగాల కిరణ్మయి విజయ్, ఉప సర్పంచ్ తాడేమ్‌రాజేందర్ ,టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వంగ రమేష్ , వార్డుసభ్యులు ఇనగాల లతా కృష్ణ, చేనుమల్ల సాంబరాజు, బత్తిని కవిత రవి, కుసుంబకిషన్ రావు, ఇంగె శాంతమ్మ వీరేశం, మల్యాల రజనీకర్ , రావుల వాణి వెంకటేష్,పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ ఇనుగాల ఐలయ్య,తదితరులు పాల్గొన్నారు.

భూ భారతి దరఖాస్తులపై

## తహసిల్దార్లు ప్రత్యేక దృష్టి పెట్టాలి :

కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 23 (నినాదం):** రెవెన్యూ శాఖలో పెండింగ్‌లోఉన్న భూ భారతి దరఖాస్తులపై తహసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలని,రాబోయే వారంలోగా పూర్తి స్థాయిలో దరఖాస్తుల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారంకలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో భూ భారతి పెండింగ్ దరఖాస్తులస్థితిగతులపై అన్ని మండలాల తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారాజిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూదరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం జరుగకుండా చూడాలని సూచించారు. ముఖ్యంగా 60రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై తహసీల్దార్ లు ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని పేర్కొన్నారు.రాబోయే వారంలోగా"జీరో పెండెన్సీ" లక్ష్యంతో పనిచేయాలని, దరఖాస్తులను క్లియర్ చేయాలని ఆయనసూచించారు. పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను జిల్లా కలెక్టర్ కార్యాలయంపర్యవేక్షిస్తుందని, ఫైళ్ల కదలికపై నిరంతరం మానిటరింగ్ ఉంటుందనితెలిపారు. కొన్ని మండలాల నుంచి ఆన్‌లైన్లో ఫైల్స్ తమ వద్దకివస్తున్నాయని, కాని భౌతిక ఫైళ్లు కార్యాలయాలకు చేరడం లేదని, ఈ అంశంపైప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే కొత్తమండలాల్లో తహసీల్దార్ కార్యాలయ భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేసి వీలైనంతత్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఎస్ ఐ ఆర్ లో భాగంగామ్యాపింగ్ ప్రక్రియలో వెంకబడిన మండలాల్లో త్వరగా పూర్తి చేయాలనిఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్, ఏఓ బానుప్రకాష్, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ వెంకటరమణ బదిలీని వెనక్కి తీసుకోవాలి : ఎమ్మార్పీఎస్



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 22 (నినాదం):** ప్రొఫెసర్ వెంకటరమణ పశు పరిశోధన స్థానం మామునూరు, విభాగ అధిపతిగా పనిచేస్తున్న ఇతన్ని ఏ కారణం లేకుండా తప్పుడు ఆరోపణ చేత ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ లేకుండానే బదిలీ చేయడం జరిగింది. ఆచార్యుడిగా ఉన్నత పదవిలో ఉన్న ప్రొఫెసర్ కి కేవలము కుల వివక్షత చూపడానికే యూనివర్సిటీ తీసుకున్న నిర్ణయమని భావించి, తెలంగాణ రాష్ట్ర ఎంఆర్పిఎస్ ప్రెసిడెంట్, రమణ,వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్, సంఘ నాయకులు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, హార్టికల్చర్, వెటర్నరీ ప్రొఫెసర్లు, విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్. ఆర్ యస్. ప్రసన్నకుమార్, ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్ కాలర్ ప్రెసిడెంట్ చిరుకూరి రాజు, రాష్ట్ర నాయకులు కలిసి తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయ ఉపకులపతిని కలిసి సమాచారము తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ ఆయన 26 సంవత్సరాలుగా సర్వీస్ లో,20 సంవత్సరాలు రిమోట్ ఏరియాలో పనిచేసే మరల పనిష్మెంట్ ఇవ్వడం లాగానే కోరుట్ల కి బదిలీ చేయడం ఇది ఒక కుల వివక్షత లాగానే భావిస్తున్నామని, ఈ అన్యాయానికి ఉద్యోగ సంఘాలు ఆవేదనను వ్యక్తం చేస్తూ మరల అక్కడే కొనసాగించాలని లేదా హైదరాబాద్ కి ట్రాన్స్ఫర్ చేయాలని, ఆచార్యుడికి తగు న్యాయం చేయాలని ఆయన అన్నారు.ఈ విషయంపై ఉపకులపతి స్పందించి, నిర్ణయాన్ని పునః పరిశీలిస్తామనీ చెప్పారు.ఈ కార్యక్రమంలో రిజిస్టర్ యూనివర్సిటీ అధికారులు పాల్గొన్నారు.

## శుభ్రతయే దైవం అని నమ్మిన వారు సంత్ గాడ్గే బాబా.. పాగర్తి సుధాకర్..!





**పాలేరు ఫిబ్రవరి 23( నినాదం):** నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో సంత్ గాడ్గే బాబా జన్మదిన శుభాకాంక్షలు మండల కేంద్రం లో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ నున్నా రవికుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ మహారాష్ట్రకు చెందిన ప్రముఖ సంఘ సంస్కర్త, సన్యాసి. అమరావతి జిల్లాలోని శేన్‌గావ్‌లో జన్మించిన సంత్ గాడ్గే బాబా అసలు పేరు దేబుజీ. సమాజంలో మూఢనమ్మకాలు, అంటరానితనం, అపరిశుభ్రతపై పోరాడుతూ, ప్రజలకు సేవ చేయడమే దేవుని పూజ అని బోధించిన నిస్వార్థ జీవి అని అన్నారు ఆయన నిరాడంబర జీవితాన్ని గడిపారనీ ఎప్పుడూ చేతిలో చిప్ప, తల మీద చిరిగిన గుడ్డతో కనిపించేవారనీ ఆయన జీవిత చరిత్ర చెపుతుందని అన్నారు కుల వివక్షకు, మూఢనమ్మకాలకు, జంతు బలులకు వ్యతిరేకంగా ప్రచారం చేశారు. శుభ్రతయే దైవం"అని నమ్మి, గ్రామాల్లో వీధులను స్వయంగా ఊడ్చేవారనీ , పేదల కోసం ఆశ్రమాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, సదావర్తనాలు ఏర్పాటు చేశారు. అమరావతిలో శివాజీ విద్యాప్రసారక్ సంస్థకు ఆయన విశేష కృషి చేశారని అన్నారు మానవ సేవయే మాధవ సేవ అని నమ్మిన గాడ్గే బాబా, చదువు, పరిశుభ్రత, మరియు కష్టపడి పనిచేయడం అనే మూడు సూత్రాలను ప్రజలకు నూరిపోశారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఆయన గౌరవార్థం అమరావతి విశ్వవిద్యాలయానికి సంతోష్ గాడ్గే బాబా అమరావతి విశ్వవిద్యాలయం' అని పేరు పెట్టిందని అన్నరు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కారదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి, పుట్టా సత్యనారాయణ మూడు రమేష్, గురజాల వీరబాబు, గెల్లా నాగసాయి తదితరులు పాల్గొన్నారు.

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం


## కుమ్మెర జాతరలో జరిగిన
# అమానుష ఘటనను ఖండిస్నాం
### అంబేద్కర్ సంఘ మండల కన్వీనర్ బొల్లంపల్లి రాజు



**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 23 (నినాదం):** నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర జాతరలో ఇటీవల చోటుచేసుకున్న అమానుష ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు అంబేద్కర్ సంఘ మండల కన్వీనర్ బొల్లంపల్లి రాజు తెలిపారు. దేవుడి దర్శనానికి వంద రూపాయలు ఇవ్వలేదనే కారణంతో రెండు నెలల పసికందు మౌనిక మృతి చెందిన ఘటనను హత్యగా పరిగణించి కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, చాకలి కులస్తులపై జరిగిన దౌర్జన్యాలను అరికట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి విద్య, వైద్యం, దైవ దర్శనం వంటి అన్ని అంశాలలో సమాన హక్కులు కల్పిస్తుందని పేర్కొన్నారు. లౌకిక రాజ్యంగా ఉన్న భారతదేశంలో ప్రతి ఒక్కరూ సమానత్వంతో జీవించే హక్కు కలిగి ఉన్నారని స్పష్టం చేశారు.
ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమాజంలో కుల వివక్షకు తావులేకుండా శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు ప్రజలందరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

## కీసర ఎంపీపీఎస్ లో డీఈవో తనిఖీలు



**కీసర, ఫిబ్రవరి 23, (నినాదం):** మేడ్చల్ జిల్లా డిఈఓ విజయకుమారి ఎంపిపిఎస్ కీసర పాఠశాలను సందర్శించారు. ప్రగతి పఠానా సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయుల తరగతి బోధలను చూసి మెరుగైన సామర్థ్యాలతో బోధించి ఎఫ్ ఎల్ ఎన్, ఓ ఆర్ ఎఫ్ లో ఎక్కువ ఫలితాలు సాధించాలని చెప్పారు. ఏఎంఓ రవీంద్రరాజు, ఎంఈఓ జమదగ్ని, జడ్పిహెచ్ఎస్ హెచ్ఎం రామ్ రెడ్డి, ఉపాధ్యాయులు శైలజ, నవనీత్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## సర్వేను అడ్డుకున్న భూ యజమానులు



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 22 (నినాదం ):** హిమాయత్ సాగర్ కలుపు కొని దర్గా మూసి రివర్ ప్రాంతాలలో మూసి ప్రాజెక్ట్ అధికారుల సర్వేను అడ్డుకున్న భూ యజమానులు సోమవారం గండిపేట మండల రెవెన్యూ అధికారులు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుజిత్ రెడ్డి మూసి సర్వే చేయడానికి రావడంతో స్థానిక భూమి యజమానులంతా కలిసి మేము గ్రామసభలో మా ప్రాపర్టీస్ ని ఇవ్వమని వాతప్రకంగా రాశి ఇవ్వంగా మాకు సరైన సమాధానం ఇవ్వకుండా ఎట్లా సర్వేకు వస్తారని అధికారులతో వాగ్వేదానికి దిగిన నిర్వాసితులు ముందస్తుగా సమాచారం ఇవ్వకుండా ఎలా వస్తారని అధికారులను నిలదీయడంతోసర్వే చేయకుండానే అధికారులు తిరిగి వెళ్ళిపోయారు . మూసి రివర్ పక్కనే ఉన్న యజమానులకు మరో రెండు రోజులలో సర్వే చేస్తామని చెప్పి అక్కడి నుండి అధికారులు వెళ్లిపోయారు.

## మునుగోడు మండల
# పురోహితులకు అరుదైన గౌరవం



**మునుగోడు, ఫిబ్రవరి 23 (నినాదం):** మునుగోడు మండల పురోహితులకు అరుదైన గౌరవం దక్కింది. మునుగోడు పట్టడానికి చెందిన పురోహితులు. ఉప్పల అభిలాష్ శర్మ, కార్తీక్ శర్మలకు హైదరాబాద్ అభినయ కళాక్షేత్రం వారు ప్రతిష్టాత్మక నంది అవార్డు ప్రదానం చేసి "పురోహిత రత్న" బిరుదుతో ఇరువురిని ఘనముగా సత్కరించారు.అభినయ కళాక్షేత్రం ఆధ్వర్యంలో నిర్వహించిన, ఈ కార్యక్రమం ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి పలువురు సీనీ ప్రముఖులు దేవీ ఉపాసకులు హాజరై అభినందించారు. పురోహిత సేవల ద్వారా ఆధ్యాత్మిక రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న అభిలాష్ శర్మ, కార్తీక్ శర్మలకు ఈ గౌరవం దక్కడం మునుగోడు గ్రామానికి గర్వకారణమైంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, సంప్రదాయాలను పరిరక్షిస్తూ సమాజానికి మార్గనిర్దేశం చేస్తున్న పురోహితులను ప్రోత్సహించడం తమ లక్ష్యమని పేర్కొన్నారు.

## ఉపాధి హామీ పనులను
# పరిశీలించిన కేంద్ర బృందం



**చింతపల్లి, ఫిబ్రవరి 23 (నినాదం)** మండలంలోని ఎం మల్లేపల్లి, తక్కలపల్లి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సోమవారం కేంద్ర బృందం సభ్యులు ఎస్ హెచ్ .దిల్కుష్ మీనా, సంజయ్ పాండే, పి ఓ.జాగృతి రాయ్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు పొలాల్లో జరుగుతున్న పనులతో పాటు, తక్కలపల్లి గ్రామంలో గుట్టపై ఉన్న చెట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ డి ఓ. అమిత్ ఖాన్, శ్యామల, డి ఆర్ డి ఎ .పి డి. శేఖర్ రెడ్డి, ఎంపీడీవో సుజాత, ఎంపి ఓ. ఇందుజా, ఏపీఓ శౌరి రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు మల్లేష్, ఆంజనేయులు, గ్రామ కార్యదర్శులు రాజు, నాగేంద్రలు,టి. ఏ. లు పద్మ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# విహెచ్ పిఎస్ ఆధ్వర్యంలో నూతన మున్సిపల్ పాలకవర్గానికి సన్మానం..!

**- వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి**
**- వికలాంగుల సమస్యలను ఎమ్మెల్యే తీసుకువెళ్లాలి**



**దుబ్బాక, , ఫిబ్రవరి 23( నినాదం):** నూతనంగా గెలిచిన దుబ్బాక మున్సిపల్ పాలకవర్గమైన చైర్ పర్సన్ శ్రీరామ్ సంగీత రవీందర్లను, వైస్ చైర్మన్ ఆశ సులోచన స్వామిని, 16 వార్డు కౌన్సిలర్ దేవుని రాజులను సోమవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్ పిఎస్ ) ఆధ్వర్యంలో స్థానిక పెద్దమ్మ దేవాలయం వద్ద సన్మానించారు. దివ్యాంగుల సమావేశం నికి డి ఎస్ ఎస్ వ్యవస్థాపకులు విహెచ్ పిఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా కో-ఆర్డినేటర్ దండు శంకర్ ముఖ్య అతిథిగా విచ్చేసి వారు మాట్లాడుతూ... పాలకులు మారిన దివ్యాంగుల బ్రతుకులు మారడం లేదని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలు వికలాంగులకు పెన్షన్ పెంపు, ఆర్టీసీ ఉచిత ప్రయాణం, ఉపకరణాలు, స్వయం ఉపాధి నిమిత్తం ఋణ సదుపాయం,బ్యాక్ లాగ్ ఉద్యోగాల భర్తీ,సదరన్ సర్టిఫికేట్ వచ్చి సంవత్సరాలు గడిచిన కొత్త పెన్షన్ మంజూరు కాలేదు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 3 సంవత్సరాలు కావొస్తున్న నేటికి వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారు. పత్రికలలో కోట్ల రూపాయలు కేటాయించినట్లు వార్తలు పెద్ద అక్షరాలలో కనిపిస్తున్న, ఆచరణలో మాత్రం అంతంత మాత్రమే. ప్రభుత్వ ప్రాజోపయోగ కార్యాలయాలలో వికలాంగులకు వీల్ చైర్ వంటి వసతులు కల్పించాలి. ఇందిరమ్మ ఇళ్లను పెళ్లికాని వాళ్లకు కూడా ఇల్లు మంజూరు ఇప్పించి డిపార్టుమెంట్ ద్వారానే నిర్మాణం గావించి ఇవ్వాలి. ప్రతి నియోజక వర్గంలో వికలాంగులకు కామ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు, మంజూరు ఇప్పించాలని, అంత్యోదయ కార్డులు, ఆరోగ్యభీమా సౌకర్యం కల్పించాలని, నకిలీ వికలాంగులను ఏరివేసే కార్యక్రమం చేపడుతున్న సమయంలోనే అర్హులైన వికలాంగులకు సదరం సర్టిఫికేట్ పొందిన వెంటనే కొత్త పెన్షన్ మాంజరు ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. అదే సమయం లో వికలాంగులకు దుబ్బాక కేంద్రంలో 5 గుంటల భూమి కేటాయించి భవన నిర్మాణం చేయించాలని మున్సిపల్ నూతన పాలకవర్గం చైర్మన్ శ్రీరామ్ సంగీత రవీందర్,వైస్ చైర్మన్ ఆస సులోచన స్వామిలకు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.అందుకు చైర్మన్, వైస్ ఛైర్మన్ గార్లు స్థానిక ఎమ్మెల్యే శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా మీకు స్థలం, భవన నిర్మాణానికి తప్పకుండా మేము కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. మీ సమస్యల పరిష్కారానికి మీకు అండగా నిలబడతామని హామీ ఇవ్వడం జరిగింది. దివ్యాంగుల సంక్షేమ సంఘం తరుపున వారిని శాలువాలతో సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో విహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు ముక్కపల్లి కనకరాజు, సీనియర్ నాయకులు వొజ్జపల్లి రాజేశ్వర్ రావు,ఎద్దు కుమార్,ఇస్తారిగల్ల రాజయ్య, ఎండి. షాదుల్, గడ్డమీది లక్ష్మి నర్సయ్య,దేవుని వెంకటేష్ సామల ప్రభాకర్,బండి లక్ష్మణ్,కాల్వ రమేష్,ఎడ్లకాడి రాజయ్య,భూమేష్ లు మరియు 16 వ వార్డు కౌన్సిలర్ దేవుని రాజు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం..

బైక్ ను ఢీకొట్టిన కంటైనర్.
ఇద్దరి మృతి "ఒకరి పరిస్థితి విషమం.
షాబాద్ మండలం నాగర్ గూడా ఈ రోడ్డులో ఘటన.




**చేవెళ్ల ఫిబ్రవరి 23 (నినాదం):** బైకును కంటైనర్ ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందిగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉంది.ఈ ఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. షాబాద్ సిఐ కాంతారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలోని ఐతాబాద్ గ్రామానికి చెందిన చెందిన దాసరి అజయ్ తండ్రి వెంకటయ్య, వయస్సు(19) ఉదయ్ కిరణ్ తండ్రి రాజు వయస్సు(20) అజమ్ తండ్రి సలీం వయస్సు (19) ముగ్గురు వ్యక్తులు ఆదివారం బైకుపై టీఎస్ 07 టీవీ 9354 గల బైకులో చేవెళ్ల కు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో, దాదాపు దాదాపు 12 గంటల 30 నిమిషాల సమయంలో నాగర్ కూడా ఎక్స్ రోడ్డు వద్దకు రాగానే ఎనకనుంచి కంటైనర్ టీఎస్ జీరో సెవెన్ యు ఎం 7340 గల లారీ ట్రక్కు అతివేగంతో వచ్చి బైకును వెనకలను ఢీకొట్టడంతో బైకుపై ఉన్న ముగ్గురు వ్యక్తులలో అజయ్, ఉదయ్ కిరణ్ అక్కడికక్కడే మృతి చెందారు. ఆజం తీవ్ర గాయాల పాలవగా మెరుగైన చికిత్స కోసం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.. ఉదయ్ కిరణ్ తండ్రి రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నమని పోలీసులు తెలిపారు.

## కె పి ఎల్ క్రికెట్ మొదటి విజేత లెవన్ స్టార్స్ జట్టు




**కమలాపూర్ ఫిబ్రవరి 23 (నినాదం):** కమలాపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్‌టోర్నమెంట్ లో భాగంగా సోమవారం ఫైనల్ మ్యాచ్ డార్క్ స్క్వాడ్ జట్టు,లేవన్ స్టార్స్ జట్టుకు మధ్య అత్యంత పోటాపోటీ గా జరిగింది. లేవన్‌స్టార్స్ జట్టు ఆరు వికెట్ల తెడాతో ఘన విజయం సాధించి మొట్టమొదటి కేపీఎల్‌ట్రోఫీని అందుకున్నారు.మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్ గా మౌటం నిరంజన్, మ్యాన్‌అఫ్ ది మ్యాచ్ గా చొప్పరి అరుణ్,లు ట్రోఫీని అందుకున్నారు.విజేతలకుకాంగ్రెస్ సీనియర్ నాయకులు డా మౌటం కుమారస్వామి ట్రోఫీని అందచేశారు. ఈకార్యక్రమంలో పెరుమండ్ల పరశురాములు, కమలాపూర్ సమ్మక్క కమిటీ చైర్మన్‌చేరాల రోహిత్, వార్డు సభ్యులు గంధసిరి అనిల్, మౌటం నాగరాజు, మార్కఅశోక్,పలువురు క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.

## 144 సెక్షన్ అమలు చేయాలి

**నల్లగొండ ప్రతినిధి ఫిబ్రవరి 23 (నినాదం) :** ఇంటర్ వార్షిక పరీక్షలు జరిగే పరీక్ష కేంద్రాల వద్ద తహసీల్దార్ లు బి యన్ ఎస్ ఎస్ -163 సెక్షన్ ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఈనెల 25 నుండి మార్చి 18 వరకు (ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు) నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షల కోసం జిల్లాలో 45 పరీక్ష కేంద్రాలలో విద్యార్థులు రాయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరంలో బీఎన్ఎస్ఎస్- 163 సెక్షన్ అమలు చేయాలని తహసిల్దారులను ఆదేశించారు.పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రాలకు దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.

## కర్ల రాజేష్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు



**కోదాడ, ఫిబ్రవరి 23 (నినాదం):** ఇటీవల మరణించిన కర్ల రాజేష్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టర్ స్వయంగా కోదాడలోని వారి నివాసానికి వెళ్లి రాజేష్ తల్లి కర్ల లలితకు మంజూరు ఉత్తర్వులను అందజేశారు. ఇల్లు రెండు--మూడు నెలల్లో పూర్తి చేసి అందించాలని హౌసింగ్ ఏఈకు ఆదేశిస్తూ, పనుల్లో జాప్యం చేయవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ, హౌసింగ్ ఏఈ జెఎస్ఎన్ మూర్తి, ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద రాణి, తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## రజకుల ప్రాణానికి విలువ లేదా?
## రెండు నెలల చిన్నారి మృతి ఘటనపై ఆగ్రహం



**కోదాడ, ఫిబ్రవరి 23 (నినాదం):** నాగర్ కర్నూల్ జిల్లాలోని కొమురెల్లి గ్రామంలో రెండు నెలల చిన్నారి మృతి చెందిన ఘటనపై రజక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి.అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామ రజక సంఘ నాయకుడు గరిడేపల్లి రాము మాట్లాడుతూ... జాతరకు వెళ్లిన దళిత మహిళను దేవదర్శనానికి అడ్డుకుని, డబ్బులు డిమాండ్ చేస్తూ వాగ్వాదానికి దిగిన వ్యక్తులు దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనలో మహిళ ఒడిలో ఉన్న చిన్నారి ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.ఈ సంఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుల వివక్షతకు తావులేకుండా ప్రభుత్వం బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన కోరారు.

## మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన...



**కోదాడ, ఫిబ్రవరి 23 (నినాదం):** మునగాల మండలం విజయరాఘవాపురం గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవనానికి సర్పంచ్ సుంకర పిచ్చయ్య సోమవారం శంకుస్థాపన చేశారు. స్థలం దానం చేసిన గన్న పుష్పమ్మను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కత్తి వెంకటేశ్వర్లు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బచ్చు ఆశోక్, పంచాయతీ రాజ్ ఏఈ వసంత, కార్యదర్శి పి.ఉపేందర్ రావు, వార్డు సభ్యులు, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి మృతి పై న్యాయం చేయలేని ప్రభుత్వం.
### మర్రిగూడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దోమల వెంకటయ్య యాదవ్.



**మునుగోడు, ఫిబ్రవరి 23 (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం చేతగానితనం వల్లనే కుమ్మెర మల్లన్న స్వామి జాతరలో పసికందు బలైందని మునుగోడు నియోజకవర్గం. మర్రిగూడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దోమల వెంకట యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రక్తానికి లేని రంగు కన్నీటి లేని కులం కేవలం మనిషికే ఎందుకు అంటుకున్నాయి, దేవునికే కులం లేదని చెప్పినోళ్లు పసిప్రాణానికి మాత్రం కులం చూపిస్తే అది భక్తి కాదు దురహంకారం వల్లే నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో చోటు చేస్తుందని తెలిపారు. 2నెలల చిన్నారి మృతి చెందడం అత్యంత దారుణమని బాధ్యులైన వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే బాధితులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. బాధిత కుటుంబం ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీస్ అధికారులపై కూడా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని దోమల ఆరోపించారు.

## వాణి విప్లవ గౌడ్‌కు ఘన సన్మానం



**మునుగోడు, ఫిబ్రవరి 23 (నినాదం)** మునుగోడు నియోజకవర్గం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ రాంనగర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ కుమార్ గౌడ్, 12వ వార్డు కౌన్సిలర్ పాక చిరంజీవి యాదవ్, 18 వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్, 19వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్ ను శాలువాల కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బత్తుల వాణి మాట్లాడుతూ, వార్డు ప్రజలు మాపై నమ్మకం ఉంచి మమ్ము భారీ మెజార్టీతో గెలిపించినందుకు జన్మంతరం రుణపడి ఉంటామని తెలిపారు. అలాగే మీ అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. మీరు మా పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా వార్డుల అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో, వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ నాయకులు, సభ్యులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ ఆత్మబంధువులకు
# ఘన స్వాగతం పలుకుదాం
### అఖిల భారత యాదవ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైకాని శ్రీనివాస్ యాదవ్



**కల్వకుర్తి, ఫిబ్రవరి 22 (నినాదం):** ఈనెల 26 అచ్చంపేట నియోజకవర్గం లోని పదిర మండల కేంద్రంలో శ్రీకృష్ణ భగవాన్ విగ్ర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేయుచున్న యాదవ ఆత్మ బంధువులు తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి, నవీన్ యాదవ్ ఎమ్మెల్యే జూబ్లీహిల్స్. అనిల్ యాదవ్ ఎమ్మెల్సీ. జైపాల్ యాదవ్ మాజీ ఎమ్మెల్యే. అంజయ్య యాదవ్ మాజీ ఎమ్మెల్యే తోపాటు యాదవ మహాసభ ప్రతినిధులకు శ్రీశైలం - హైదరాబాద్ ప్రధాన రహదారి దేవరకొండ చౌరస్తా వద్ద ఘనంగా స్వాగతం పలకు దామని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బై కాని శ్రీనివాస్ యాదవ్ పిలుపు నిచ్చారు. పట్టణంలోని ప్రభుత్వం అతిధి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు శ్రీకృష్ణ భగవానుడి భగవద్గీత మార్గ దర్శమని ఆయన పేర్కొన్నారు ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి అచ్చంపేట. కల్వకుర్తి. నాగర్ కర్నూల్ నియోజకవర్గాల నుండి యా దవ బంధుమిత్రులు భారీగా తరలిరావాలనీ ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు ఈడ మోని లాల్ యాదవ్. కల్వకుర్తి. వంగూర్ మండలాల యాదవ మహాసభ అధ్యక్షులు రుక్కయ్య యాదవ్. ఈడమోని తిరుపతయ్య యాదవ్. యాదవ్ మహాసభ యువజన సంఘం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ తిరుపతయ్య యాదవ్. గౌరవ అధ్యక్షులు పుల్లయ్య యాదవ్. శేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

## పోలీస్ క్రీడాకారుల ప్రతిభా ప్రదర్శన,
## 35 పతకాల ఘన విజయం
### రాష్ట్ర స్థాయి నాల్గవ పోలీస్ క్రీడా సమ్మేళనంలో స్వర్ణ, రజత, కాంస్య పతకాల వర్షం



**కరీంనగర్, 23 ఫిబ్రవరి, 23(నినాదం ):** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది రాష్ట్ర స్థాయి నాల్గవ పోలీస్ క్రీడా సమ్మేళనంలో విశిష్ట ప్రతిభ కనబరిచి మొత్తం 35 పతకాలను సాధించారు. ఈ క్రీడా పోటీలు గత వారం రోజులుగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ వేదికగా నిర్వహించబడ్డాయి. సాధించిన పతకాలలో 9 స్వర్ణ, 13 రజత, 13 కాంస్య పతకాలు ఉన్నాయి.ప్రధాన విజేతలు..అసిస్టెంట్ కమిషనర్ మాధవి టేబుల్ టెన్నిస్‌లో రెండు స్వర్ణ పతకాలు, బ్యాడ్మింటన్‌లో ఒక రజత, యోగాలో ఒక కాంస్య పతకం సాధించారు. ఇన్స్పెక్టర్ జి. రవి కిరణ్ 45 పైబడిన విభాగం బ్యాడ్మింటన్‌లో కాంస్య, సింగిల్స్‌లో రజత పతకం గెలుచుకున్నారు. కానిస్టేబుల్ ఎ. స్వప్న ఆర్మ్ రెజ్లింగ్, టేబుల్ టెన్నిస్ డబుల్స్ మరియు జట్టు విభాగాల్లో మూడు స్వర్ణ పతకాలు సాధించారు. కానిస్టేబుల్ ఎల్. శ్రీజ టేబుల్ టెన్నిస్ డబుల్స్, జట్టు విభాగాల్లో స్వర్ణాలు, సింగిల్స్‌లో రజత పతకం పొందారు. కానిస్టేబుల్ శ్రీధర్ ఈత పోటీల్లో స్వర్ణ, రజత, కాంస్య పతకాలు సాధించారు. కానిస్టేబుల్ జె. సాయి దీప్ జలక్రీడల్లో స్వర్ణ, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. ఇతర విజేతలు...రెజ్లింగ్‌లో ఎండి సోహైల్ (కాంస్య), పవర్ లిఫ్టింగ్‌లో ఎం. అరుణ (రజత), కబడ్డీలో కె. గౌతమి ప్రసన్న, ఎల్. జయ (కాంస్య), యోగాలో డి. బాలకృష్ణ, ఎ. శంకర్ (చెరో రెండు రజతాలు), జూడోలో ఎండి సల్మాన్ అలీ (కాంస్య), 45 పైబడిన బ్యాడ్మింటన్‌లో మల్లేష్ (కాంస్య), డిస్కస్ త్రోలో డి. రాజు (రజత), ఆర్మ్ పవర్ లిఫ్టింగ్‌లో వై. రవి కుమార్ (రజత), శరీర సౌష్టవంలో కె. గణేష్ (రజత), హ్యామర్ త్రోలో ఎ. తిరుపతి (రజత), టేబుల్ టెన్నిస్ మరియు షటిల్‌లో పి. ఉమారాణి (నాలుగు కాంస్య పతకాలు) ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం క్రీడాకారులను అభినందిస్తూ, కఠిన విధుల్లోనూ క్రీడల పట్ల నిబద్ధత చూపడం అభినందనీయ మన్నారు. క్రీడలు మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని, గెలుపోటములను సమానంగా స్వీకరించి జాతీయ స్థాయిలో మెరుగైన ఫలితాల కోసం కృషి చేయాలని సూచించారు. ఈ విజయాలు శాఖలోని సిబ్బందికి ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు.

## -పదో తరగతి పరీక్షలకు
# పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి
## -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 23 (నినాదం) :** మార్చి14వ తేదీ నుంచి ప్రారంభంకానున్న పదో తరగతి వార్షిక పరీక్షలకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లుచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. పదో తరగతి పరీక్షలనిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై సోమవారం కలెక్టరేట్లోనిసమావేశ మందిరంలో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్‌మాట్లాడుతూ మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు ప్రతి రోజు ఉదయం 9.30 నుంచిమధ్యాహ్నం 12.30 గంటల వరకు పదో తరగతి వార్షిక పరీక్షలు కొనసాగుతాయన్నారు.జిల్లా వ్యాప్తంగా 7,228 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా 37 పరీక్ష కేంద్రాలను ఏర్పాటుచేశామన్నారు. పరీక్షల నిర్వహణ కోసం 37 మంది సూపరింటెంట్లు, 37 మందిడిపార్టెంటల్ అధికారులను నియమించినట్లు చెప్పారు. సంబంధిత అధికారులుపరీక్షల నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు సజావుగాపూర్తయ్యేలా బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. నిర్ణీతసమయానికి విద్యార్థులు కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలు సజావుగా కొనసాగేలా అవసరమైన అన్నిఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు. పరీక్షలు జరిగే సమయంలో పరిసరప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని ఆదేశించారు. ఆశావర్కర్లు, ఏఎన్ఎంలను సెంటర్లలో నియమించాలని, విద్యుత్ సరఫరాకు అంతరాయంఏర్పడకుండా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష సమయాలకు అనుగుణంగా బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రశ్నపత్రాలు, అన్సర్ షీట్లను తగిన భద్రత మధ్య తరలించాలని సూచించారు.కేంద్రాలలోకి సెల్ఫోన్లను అనుమతించకూడదన్నారు. పరీక్షా కేంద్రాల చీఫ్‌సూపరింటెండెంట్లు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపుకలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)యాదయ్య, డిఇఓ అబ్దుల్ ఘని, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పత్తిపాకలో దోమల నివారణ మందు స్ప్రే.



**ధర్మారం ఫిబ్రవరి 23 (నినాదం) :** మండలంలోని ప్రతిపాక గ్రామంలో ఈరోజు దోమల నివారణ కై ఫాగింగ్ మిషన్ తో సర్పంచ్ మాదాల శ్రావణి హరీష్ ఆధ్వర్యంలో వాడవాడలామందు ను స్ప్రే చేయించారు. గ్రామంలో దోమల ఉధృతి పెరుగుతున్న క్రమంలో ప్రజలు జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు ఈ చర్య చేపట్టడం మంచితరణమని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాదాల శ్రావణి హరీష్ మల్లేశం మహేందర్ మునిందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# డాక్టర్ రత్నం ముళ్లపూడి మరణం తీరని లోటు.
### మాజీ కార్పొరేటర్ బిజెపి నేత రావుల శేషగిరి.



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 23 (నినాదం)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ కేంద్రంలో దశాబ్దాల క్రితం ఏర్పాటుచేసిన ఉషా ముళ్ళపూడి కార్డియాక్ సెంటర్ వ్యవస్థాపకులు, ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ రత్నం ముళ్ళపూడి మరణం తీరని లోటని బిజెపి నేత మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి తెలిపారు. డాక్టర్ రత్నం ఉషా ముల్లపూడి మృతి చెందడంతో రావుల శేషగిరి స్థానిక పార్టీ ముఖ్య నేతలతో కలిసి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలకు అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్యాన్ని అందించిన మహోన్నత వ్యక్తి ఆయన అని డాక్టర్ రత్నం ముళ్లపూడి సేవలను కొనియాడారు. డాక్టర్ రత్నం ఉషా ముల్లపూడి గాజులరామారంలో ఉషాములపూడి కార్డియా సెంటర్ ను ఏర్పాటు చేసి స్థానిక ప్రజానీకంతో పాటు తెలుగు రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన హృద్రోగ రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించి విజయవంతంగా గుండె ఆపరేషన్ పూర్తి చేసి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్ది, ప్రాణదాతగా నిలిచిన ఘనత సొంతం చేసుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ కాలనీ అధ్యక్షులు దేగుల సతీష్ బాబు, ప్రసాద్, కుంపట్ల శ్రీనివాస్, రమేష్ బాబు తదితర నాయకులు డాక్టర్ రత్నం ముళ్ళపూడి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.